

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 16 పేజీలు

## పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెద్దపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**సూర్య-పెద్దపల్లి రూరల్**

ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్మంతునిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ముత్తారం గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూల్, అంగన్వాడి కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. హన్మంతునిపేట పేట జిల్లా పరిషత్ ఉన్నత (మిగతా 2లో)

## తెలంగాణ తెగువను చాటిచెప్పిన ధీర వనిత చాకలి ఐలమ్మ

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**సూర్య వేములవాడ**

భూస్వాములకు పెత్తందార వ్యవస్థకు వ్యతిరేకంగా గొప్ప పోరాటం చేసిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కొనియాడారు. వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఐలమ్మ పోరాటం (మిగతా 2లో)




## సంక్షేమ అధికారులు హాస్టల్లో తప్పనిసరిగా నిద్ర చేయాలి

- ఎంఈఓలు, ప్రత్యేక అధికారులు నిరంతరం హాస్టళ్లను పర్యవేక్షించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలోని అన్ని విద్యార్థి వసతి గృహాలను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు నిరంతరం పర్యవేక్షించాలని, హాస్టల్‌లో రాత్రి నిద్ర చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా (మిగతా 2లో)

## నేతన్నలపై మొసలి కన్నీరు కారుస్తున్న కేటీఆర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- మరో పదేళ్లయిన బిఆర్ఎస్‌కు అధికారం రాదు
- గత ప్రభుత్వ హయాంలో అవినీతిని బయటపెడతాం
- హైడ్రాతో కబ్జాకు గురైన భూములను విడిపిస్తున్నాం

8లో



## మూర్ఖపు ప్రభుత్వం.. దివాలా కోరు రాజకీయం

- తన మీద కోపంతో నేతన్నలను ఇబ్బంది పెడుతున్నారు
- పది నెలలుగా ఉపాధి లేక నేతన్నల ఇబ్బందులు
- దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు
- అధికారులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చేయాలి
- హైడ్రా పేరుతో సీఎం హైడ్రామా...
- సీఎం అన్నకు ఒక నీతి, పేద ప్రజలకు ఒక నీతా?
- సీఎం రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

2లో

**సూర్య రాజన్న సిరిసిల్ల**



# మూర్ఖపు ప్రభుత్వం..దివాలా కోరు రాజకీయం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్రంలో నడుస్తున్నది మూర్ఖపు ప్రభుత్వం, దివాలా కోరు రాజకీయమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. గురువారం తన సొంత నియోజకవర్గమైన సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. పట్టణంలోని స్థానిక తెలంగాణ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ తనమీద కోపంతో సిరిసిల్ల నేతన్నలకు ఆర్డర్ ఇవ్వకుండా,ఉపాధి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో ఉత్పత్తి చేసిన బతుకమ్మ చీరలపై సీఎం రేవంత్ రెడ్డికి కనీస అవగాహన లేదన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యల పరంపర కొనసాగిందని,అప్పుడే తమ నాయకుడు కేసీఆర్ 50 లక్షల రూపాయలతో ట్రస్ట్ ఏర్పాటు చేసి నేతన్నలను ఆదుకున్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నేత కార్మికుల కు ఉపాధి కల్పించాలని,కనీసం 20 వేల రూపాయల వరకు సంపాదించేలా ఏదైనా చేయాలన్న తలంపుతో బతుకమ్మ చీరల పథకం ప్రవేశపెట్టామని ఆయన వెల్లడించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా సిరిసిల్ల నేతన్నలకు 3350 కోట్ల రూపాయల ఆర్డర్లను అందించామని,బతుకమ్మ చీరలతో పాటు రంజాన్ తోఫా,స్కూల్ యూనిఫామ్స్, క్రిస్టియన్ సోదరులకు ఇచ్చే చీరలు,బట్టలను సిరిసిల్లలోనే తయారు చేయించామన్న విషయం మర్చిపోకూడదన్నారు. దురదృష్టవశాత్తు రాష్ట్రం



లో తమ ప్రభుత్వం రాకపోవడంతో నేతన్నలకు కేవలం 200 కోట్ల రూపాయల బకాయిలను పెద్దది చేసి చూపిస్తున్నారని అన్నారు. నేత కార్మికు లకు సంవత్సరం పొడవునా పని కల్పిస్తామని,తమ కంటే ఎక్కువ ఉపాధి కల్పిసామని హామీలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు చేసిందేమిటి అని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం తలకెక్కిన కొంత మంది కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని,అధికారం శాశ్వతం కాదన్న విషయం గుర్తుపెట్టుకోవాలని కేటీఆర్ సూచించారు. అధికారులు ప్రోటోకాల్ మరిచి కాంగ్రెస్ నాయకుల సూచనల మేరకే పని చేస్తున్నారన్న అధికారులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చేయాలన్నారు.ప్రక్కన ఆంధ్రప్రదేశ్ లో జరిగిన విషయం చూసి నేర్చుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే తాము అధికారంలోకి వచ్చాక జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు.మళ్లీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అప్పుడు కలెక్టర్ అయినా, ఆర్డీవో అయినా ఎవరిని వదిలిపెట్టబోమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో హై డ్రామా చేస్తున్నాడన్న కేటీఆర్,తన అన్నకు ఒక నీతి పేద ప్రజలకు ఒక నీతా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో కనికరం లేకుండా పేదల ఇల్లు కూల్చివేస్తున్నారన్న ఆయన,హైడ్రా బాధితులకు అండగా ఉంటామని, న్యాయ సహాయం చేస్తామని వెల్లడించారు. సిరిసి ల్ల జిల్లాలో తాము ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాలకు ఇటీవల జరిగిన కేటాయింపుల్లో అవకతవకలు జరిగినట్టు సొంత కాంగ్రెస్ నాయకులే విమర్శిస్తున్నారని కేటీఆర్ వెల్లడించారు. మూడు నాలుగు లక్షలకు రేషన్ షాపులు అమ్ముకున్నారన్న ఆయన,తన చేతిలో ఓడిపోయిన ఒక కాంగ్రెస్ నాయకుడు ఏం చెప్తే,అధికారులు అదే చేస్తున్నారని మండిపడ్డారు. తమ హయాంలో చేసిన అభివృద్ధి పనులను చెప్పుకోవడంలో ఫెయిల్ అయ్యామన్న కేటీఆర్,త్వరలోనే కెసిఆర్ నాయకత్వంలో తిరిగి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు కేటీఆర్ చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్,సిరిసిల్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి,మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తదితరులు పాల్గొన్నారు.



## రాంలీలా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- రాంలీలా కన్వీనర్ కుంట రాజేందర్ రెడ్డి**

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజున ఎల్ఎండి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ముందు రాంలీలా కార్యక్రమంను ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో ఇక్కడికి చేరుకొని రామ లీల కార్యక్రమాన్ని తిలకిస్తారు. ఈ సంధర్భంగా రాంలీలా కన్వీనర్ కుంట రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మానగర్ గ్రామ ప్రజలు దసరా రామ్ లీలా ఉత్సవాన్ని తమ భుజాలపై వేసుకొని ప్రతి ఒక్క సభ్యుడు కమిటీ మెంబర్గా వ్యవహరించి ఈ ఉత్సవానికి వచ్చేటువంటి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వోవేల్స్ స్కూల్ లో కాలిగ్రఫీ పోటీలు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక విద్యానగర్ లోని , వోవేల్స్ స్కూల్ విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు గత కొంత కాలంగా లూసిడా కాలిగ్రఫీ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విద్యార్థులకు కాలిగ్రఫీ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాలిగ్రఫీ ట్రైనర్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో మంచిమార్కులు పొందటానికి అందమైన చేతిరాత కీలక పాత్ర పోషిస్తుందని అందుకు లూసిడా కాలిగ్రఫీ ఉపయోగడుతుందని విద్యార్థులందరూ తప్పకుండా నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ జె. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్ మమత కాలిగ్రఫీ ట్రైనర్ ని శాలువా తో సత్కరించారు.

## కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ వీర వనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కరీంనగర్ పోలీసు కమీషన రేట్ కార్యాలయములో గురువారం ఘనంగా నిర్వహించారు. అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనా రాయణ, సీపీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ నిరంకుశంగా వ్యవహరించిన రజాకార్లకు, జమీందార్లకు, దొరలకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఆమె చేసిన పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన భూపో రాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో అడిషనల్ డీసీపీ ఎ.ఆర్. అనోక్ జై కుమార్, ఆర్.ఐ. లు రజినీ కాంత్ (అడ్మిన్), శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్) ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లా బ్యాడ్జీలతో కార్యదర్శుల నిరసన

**సూర్య చిగురుమామిడి....**



నల్లగొండ జిల్లాలో సస్పెన్షన్కు గురి చేయబడిన ఎంపీడీవో ,పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని తిరిగి ఉద్యోగంలోకి చేర్చుకోవాలని, ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ వాతావరణం లో ఉద్యోగం చేసేలా వీలు కల్పించాలని, కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,మండల పరిషత్ కార్యాలయంలో సెక్రెటరీల జిల్లా అధ్యక్షుడు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఇన్చార్జి ఎంపిడిఓ ఖాజా మొహీనొద్దీన్, ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ స్వరూప, సెక్రటరీల జిల్లా అధ్యక్షుడు గోదారి అజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి, సీతారాంపూర్ సెక్రెటరీ ఎస్ స్వర్ణలత, బి సంపత్ , ఎస్ రమేష్ ,మంజుల, బొమ్మనపల్లి సెక్రటరీ రమణారెడ్డి,శ్రీలక్ష్మి, గాగిరెడ్డిపల్లి సెక్రెటరీ సంపత్, అటెండర్ మల్లారెడ్డి ,నవీన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు,కంప్యూటర్ ఆపరేటర్లు, మండల ప్రజా పరిషత్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.

## పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

(మొదటి పేజి తరువాయి)

పాఠశాలలో చదివింది అర్థం చేసుకునేలా విద్యార్థుల గ్రహణ శక్తి మెరుగయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాలలో మరమ్మత్తుకు గురైన కంప్యూటర్లను తొలగించాలని, విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందజేయాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. హన్మంతునిపేట అంగన్ వాడి కేంద్రంలో లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముత్తారం గ్రామం లోని అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు మెరుగు పర్చేందుకు లక్ష్యాల నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిశీలించిన కలెక్టర్ మరో భవనం లోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, ఎత్తు తక్కువ, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీ సమయంలో పాఠశాల హెడ్ మాస్టర్ లు జి. దశ రథం, పి.నాగరాజు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తెగువను చాటిచెప్పిన ధీర వనిత చాకలి ఐలమ్మ

(మొదటి పేజి తరువాయి)

చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తి ఇచ్చిన దీరవనిత ఐలమ్మ అన్నారు. ఈ తరంవారు ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలని సూచించారు. పోరాట యోధులను, ఉద్యమ కారులను ప్రజా ప్రభుత్వం గుర్తిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవీంద్ర భారతిలో చాకలి ఐలమ్మ నాటక ప్రదర్శన పాల్గొని అదే రోజున కోఠిలోని ఉమెన్స్ కాలేజీ కి చాకలి ఐలమ్మ పేరు పెట్టి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. చాకలి ఐలమ్మ మనుమరాలను బిసి కమిషన్ మెంబర్ గా నియమించారని, ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులకు దక్కిన గౌరవం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యమ కారులను, అమరుల కుటుంబాలకు వారు పట్టించుకోలేదని, ప్రజా ప్రభుత్వంలో మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోతున్నామన్నారు. ఉద్యమకారులకు పెద్ద పీట వేస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర సమయంలో దేశవ్యాప్తంగా జనాభా, కులగనన జరగాల్సిందేనని అన్నారు. దానికి అనుగుణంగా అసెంబ్లీ సమావేశాలలో బీసీ కులగలన బిల్లును ప్రవేశపెట్టామని, అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వంలో ముందుకు పోతున్నామన్నారు. మూడు రోజుల క్రితం వేములవాడ పట్టణంలో రజక సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వచించడం జరిగిందని, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తీసుకొని ముందుకు పోదామని పిలుపునిచ్చారు.

## సంక్షేమ అధికారులు హాస్టల్లో తప్పనిసరిగా నిద్ర చేయాలి

(మొదటి పేజి తరువాయి)

సత్పతి ఆదేశించారు. మండల విద్యాధికారులు, మండల ప్రత్యేక అధికారులు హాస్టళ్ళను సందర్శించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ అధికారులు, మండల విద్యాధికారులతో గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వసతి గృహంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా పనిచేసే విధంగా చూడాలని ఆదేశించారు. ఇతరులను హాస్టల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ టేబుల్ వంటి సౌకర్యాలను విద్యార్థుల కోసం తప్పనిసరిగా వినియోగించాలని ఆదేశించారు. హాస్టల్లకు సరఫరా అవుతున్న స్టాక్ వివరాలను వెల్ఫేర్ అధికారులు పరిశీలించి నాణ్యమైన సరుకులను మాత్రమే తీసుకోవాలని అన్నారు. అన్ని హాస్టల్లో ఆర్వో వాటర్ ప్లాంట్లు వినియోగించాలని అన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లేలా చూడాలని ఆదేశించారు. వసతి గృహం నుండి పాఠశాల, కళాశాలకు హాజరవుతున్న విద్యార్థుల హాజరు వివరాలను ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థికి హాజరు శాతం ఎక్కువగా ఉండేలా చూడాలని, హాస్టల్లో ఇంటి వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. విద్యార్థులు ప్రేరణ పొందే మంచి సినిమాలను వారంలో ఒకసారి హాస్టల్లో ప్రదర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, డీఈఓ జనార్ధన్ పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**- మంత్రి పొన్నం ప్రభాకర్ కు, వక్ఫ్ బోర్డు చైర్మెన్ కు కరీంనగర్ ముస్లిం జేపీసీ నేతల వినతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గడచిన పది సంవత్సరాలలో గత ప్రభుత్వంలో హామీలు ఇచ్చి అమలు కాకుండా పెండింగ్ లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ ముస్లిం జేపీసీ అధ్యక్షుడు అబూబకర్ ఖాలీద్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ లో గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ శివారులోని చింతకుంట వద్ద అసంపూర్తిగా ఉన్న మైనారిటీ కమ్యూనిటీ హాల్ను నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని, కరీంనగర్ లో మైనారిటీ స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయాలని, వక్ఫ్ బోర్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, మదీనా కాంప్లెక్స్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి కాంప్లెక్స్ ను ఆధునికరించాలని, ఉర్దూ మీడియం స్కూళ్లలో విద్యా వాలంటీర్లను నియమించాలని, ప్రస్తుత డీఎస్సీ లో ఉర్దూ మీడియం లో ప్రభుత్వం కేటాయించిన ఎస్సీ ఎస్టీ పోస్టులను డి రిసర్వ్ చేసి అర్హులైన అభ్యర్థులందరికీ ఉద్యోగాలు కల్పించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం



ప్రభాకర్ ను కలిసి కరీంనగర్ ముస్లిం జేపీసీ నేతల వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ మూడు విభాగాలను కలిపి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి, చేయాల్సిన పనులు, పెండింగ్లో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి గల మార్గాలను అన్వేషించి అనంతరం ఈ మూడు విభాగాల రాష్ట్రస్థాయి చైర్మన్లను కరీంనగర్కు రప్పించి వారి ఎదుట ఈ సమస్యలన్నింటినీ ప్రస్తావించి పరిష్కారం చేసేందుకు తానే స్వయంగా తాను హాజరై, సమావేశంలోనే అప్పటికప్పుడే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి ప్రభాకర్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ తో ఫోన్లో మాట్లాడారు కరీంనగర్ మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై కలిసి వాటి పరిష్కారానికి మార్గం చూపుదామని కోరారు. అనంతరం మంత్రి సూచనల మేరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయం చైర్మన్ అజమతుల్లా హుస్సేనీ తో కరీంనగర్ ముస్లిం జేపీసీ నేతలు భేటీ అయ్యారు. వాక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వక్ఫ్ ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు కరీంనగర్ నుంచి మొదలు పెడతామని, ఈ మూడు రోజుల్లో కరీంనగర్ జిల్లాలోని సమస్యలన్నింటిని రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలోని యావత్తు ఉద్యోగులు కరీంనగర్లో క్యాంపు ఏర్పాటు చేసి అప్పటికప్పుడే సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్, మజర్ మొహియుద్దీన్ సాజిద్, ఫసియుద్దీన్ నవాబ్, జమిలోద్దీన్, సమద్ నవాబ్, ఎండి తాజుద్దీన్, అబ్బాస్ సమీ, ఎస్ఏ మొహసీన్, సదర్ ఖాజీ మంఖబత్ ఖాన్, హాఫిజ్ జియఉల్లాహ్ ఖాన్, ఎంఏ ఖాలీద్, జమీల్, జుబేర్ అహ్మద్, వసిముద్దీన్, షోయబ్ లతీఫీ, లయిక్ ఖాద్రి, నిహల్, అహ్మద్ అలీ, ఖాజాఖాన్, ఎంఏ మతిన్, చాన్, జాఫర్, సాధక్ అలీ పాల్గొన్నారు.

## రోడ్డును బాగు చేయించండి సారూ...!

**- తహసీల్దార్ ను కలిసిన రైతులు**

**సూర్య తిమ్మాపూర్**



వర్షాలతో పాడైపోయిన రోడ్ను బాగు చేయించండి సారూ అంటూ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి పరిధిలోని పొగాకులపల్లె రైతులు గురువారం తహసీల్దార్ విజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం ద్వారా కోరారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పొగాకులపల్లె నుండి రామకృష్ణకాలనీ కి వెళ్లే రోడ్ గుంతలతో ధ్వంసం అయింది. మందు బస్తాలు, వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలను తీసుకెళ్లేందుకు, కూలీలను తరలించే వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బందిగా ఉంటుందని రైతులు తహసీల్దార్ కు వివరించారు. గతంలో కూడా రోడ్ ఎన్నోసార్లు వర్షాల తాకిడికి చెడిపోయినప్పటికి రైతులే సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించుకున్నామని వినతిపత్రం లో పేర్కొన్నారు. వరికోతల తర్వాత కల్లాల నుండి ఐకేపి కేంద్రానికి దాన్యాన్ని తరలించేందుకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా రోడ్ నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని తహసీల్దార్ ను కోరారు. పొగాకులపల్లె రైతులు సుగుర్తి జగదీశ్వరాచారి, నాంపెల్లి అంజయ్య, బొంతల శ్రీనివాస్, మల్లయ్య, ముంజ రమేష్, అనిల్, గూల్ల సంతోష్, పండుగ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




## డ్రగ్స్, గంజాయి వంటి చెడు అలవాట్లకు బానిసలు కావద్దు

**- యాంటీ నార్కోటిక్ ఏసీపీ ఉపేందర్**

**సూర్య, చొప్పదండి**

సిపి కరీంనగర్ ఆదేశాల మేరకు గురువారం రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆంటీ నార్కోటిక్ బ్యూరో ఏసిపి ఉపేందర్, సిఐ కృష్ణమూర్తి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చెడు అలవాట్లకు బానిసలై బంగారు భవిష్యత్ ను అంధకారం చేసుకోవద్దని మంచి మార్గంలో ప్రయాణించాలని తెలిపారు. గంజాయి పెంచడం, రవాణా చేయడం లేదా ఏ రూపంలో కూడా దానిని తీసుకోవడం నేరం అని, ఈ నేరానికి పాల్పడితే ఎన్ డి పి ఎస్ ఆక్ట్ ప్రకారం కఠినమైన శిక్షలు విధిస్తారని విద్యార్థులకు చట్టాన్ని వివరించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లఘు చిత్రాలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్, సైనిక్ స్కూల్ డైరెక్టర్ కేసీ రెడ్డి, ప్రిన్సిపల్ కాళహస్తి, చొప్పదండి ఎస్ ఐ అనూష, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి రజక సంఘ అధ్యక్షులు పోతుగంటి సంపత్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. పోతుగంటి సంపత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ జయంతి సందర్భంగా గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని స్మరించుకున్నారు. మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మగారి పేరును కోఠీలోని మహిళా విశ్వవిద్యాల యానికి పెట్టిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఆ యోధురాలి వారసులకు సముచిత గుర్తింపును కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో రవి సానగొండ సది కనుకయ్య నరసింహస్వామి సమ్మయ్య అచ్చయ్య వెంకట మల్లు కమలాకర్ అనిల్ శ్రీకాంత్ హరికృష్ణ నాంపల్లి పరుశరాములు రజక కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఆదినారాయణ హఠాన్మరణం బాధాకరం

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య తిమ్మాపూర్**

సీనియర్ జర్నలిస్ట్, ఈటీవీ హైదరాబాద్ బ్యూరో చీఫ్ ఆదినారాయణ హఠాన్మరణం ఎంతో బాధాకరమని ఎంఎల్ఏ సత్యనారాయణ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. మీడియా రంగంలో ఎంతో అనుభవం, నిబద్ధత కల ఆదినారాయణ మరణం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి, అలాగే కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కొత్త పల్లి లో కుక్కల పట్టివేత

**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లి మున్సిపల్ పట్టణంలో కుక్కలు అత్యధికంగా ఉన్నందున కుక్కల దాడికి వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కరీంనగర్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి ఏబీసీ సెంటర్ స్వతంత్ర ఏజెన్సీస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కొత్తపెల్లి పట్టణంలో ఉన్నటువంటి కుక్కలను పట్టి ఏ బీసీ కేంద్రానికి తరలించి వాటికి భర్త కంట్రోల్ చేయటం జరిగింది అని తెలిపారు.

## 9వ డివిజన్ లో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు

**సూర్య కరీంనగర్ టౌన్**

జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలి ఆదేశం మేరకు ఈ రోజు 9వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ టేల భూమయ్య సమక్షంలో, 9వ డివిజన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్లం కనకలక్ష్మీ ఆధ్వర్యంలో డివిజన్ లోని పలు మహిళలకు మహిళా కాంగ్రెస్ సభ్యత్వం నమోదు అంద జేయడం జరిగింది. సభ్యత్వం తీసుకున్న వారిలో అంజలీ, రమ, ప్షజిత, తిరుమల, శ్రీవాని, మున్న తదితరులు ఉన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రజాకార్లకు, భూ స్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి స్ఫూర్తిని చాటిన వీరణారి చాకలి ఐలమ్మ అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో తెలంగాణ ఉద్యమ నాయకురాలు చిట్యాల జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై నగరంలోని ఆమే విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు కార్పోరేటర్లు, రజక సంఘం నాయకులు కూడ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తూ...ఆమే పోరాట పటిమను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు నేతికుంట యాదయ్య, కచ్చు రవి, సుధగోని మాధవి కృష్ణ గౌడ్, ఎడ్ల సరిత అశోక్, కోల మాలతి సంపత్, రజక సంఘ నాయకులు మైఖెల్ శ్రీనివాస్, ప్రశాంత్, సంపత్, రాజయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భూమి కోసం భూక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫర్తిని నిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, 55వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చేతి చెంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 27న హైదరాబాద్ జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయండి

**- ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు ఎల్కటూరీ ఇషాక్**

**సూర్య కరీంనగర్ టౌన్**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27 న హైదరాబాదులో జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయాలని పోస్ట్ ఆవిష్కరణ జిల్లా ఎస్ ఆర్ ఆర్ కళాశాల వద్ద చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ టౌన్ అధ్యక్షులు ఎల్కటూరీ ఇషాక్ సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ కాస్మోటింగ్ చార్జీలను 3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 16 మండలాలు ఉంటే ఏ ఒక్క మండలానికి కూడా రెగ్యులర్ ఎంఈఓ లేని పరిస్థితి ఈ జిల్లాలో నెలకొంది అని వారు తెలియజేశారు. ఈనెల 27న హైదరాబాదులో జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను మేధావులను కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విష్ణు, రమేష్, భాను చందు, మఠ్రి శంకర్, శ్రీను, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ధర్నాను జయప్రదం చేయండి

**- యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి**

**06 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని దశలవారి పోరాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 28న హైదరాబాదులోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి పిలుపునిచ్చారు. జిల్లాలోని పలు పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా గురుకుల పాఠశాలలో పనివేళలతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నైట్ స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులు రాత్రి 9:00 అనంతరం ఇల్లు చేరుకోవడానికి అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. అలాగే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, 010 పద్దు కింద జీతాలు ఇవ్వాలని, డిప్యూటీ వార్డెన్, కేర్ టేకర్లను నియమించి ఉపాధ్యాయులకు ఒత్తిడి నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఆర్ట్స్, క్రాఫ్ట్, లైబ్రేరియన్, స్టాఫ్ నర్స్ లకు క్రాస్ ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం వెంటనే బకాయి ఉన్న మూడు డీఏ లను ఇస్తానని పిఆర్సిని అమలు చేస్తానన్న ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకోవాలని కోరారు.



# నియోజకవర్గ ప్రజల కోసం కాపలా కుక్కలా పనిచేస్తా

## - జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**సూర్య-కోరుట్ల**

కోరుట్ల నియోజకవర్గం ప్రజల కోసం వారికి ఎల్లవేళలా అండగా ఉంటూ కాపలా కుక్కలా పనిచేస్తాన నీ కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడుకల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. గురువారం పట్టణంలోనీ పార్టీ కార్యాలయంలో కోరుట్ల 30వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీని వీడి విద్యాసాగర్ రావు సమ క్షంలో టిఆర్ఎస్ లో చేరారు. అనంతరం విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో తన హయాములోఅభివృద్ధి చేశామని అన్నారు. ఎల్లవేళలా ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేస్తూ వచ్చామని అలాగే తన కుమారుడు డాక్టర్ సంజయ్ కూడా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నాలాగే ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు తీర్చడం కోసం అనునిత్యం సేవ చేస్తున్నాడని అన్నారు. గతంలో కొందరు నాయకులు నాతో ఉంటూ నాతోనే పని చేసుకుంటూ లాభపడిన నాయకులు ప్రభుత్వం మారాక తుఫానుల పార్టీ మారి కేవలం తమ స్వార్థం కోసం ధనార్జన కోసమే ఇతర పార్టీలకు వెళ్లారని అలాంటి వారి గురించి ఆలోచించకుండా ప్రస్తుతం పార్టీలో పని చేస్తున్న నాయకుల కోసం ప్రజల కోసం నా



సాయ శక్తులు పని చేస్తాను అని అన్నారు. నా మీద నమ్మకంతో ఉన్న వారిని వదులుకోనని అన్నం పెట్టిన అమ్మను మరువకండి అని, అలాగే తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన విధంగా కొందరు నాయకులు స్వార్థపరులు వేరే పార్టీలకు వెళ్లారని అలాంటివారు ఇప్పటికైనా ఆత్మ విమర్శన చేసుకుని మళ్లీ కన్నతల్లి లాంటి పార్టీలోకి రావాలని వారినీ ఇప్పటికైనా స్వాగతిస్తామని అన్నారు. పార్టీ మారిన వారికి భగవంతుడు వారి బుద్ధి మార్చి ఘర్ వాపస్ కు రావాలని కోరారు. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను నమ్మి ప్రజలు ఓటేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని ప్రజలు ఇప్పుడు ఇలాంటి ప్రభుత్వాన్ని ఏర్పరుచుకోవడం తాము చేసిన తప్పు అని కొందరు వారు చెప్పులతో వారే కొట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అలాగే రైతు రుణమాఫీలను వెంటనే అమలు చేసి ప్రజలకు మేలు చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. హైదరాబాదులో హైడ్రా పేరుతో సామాన్య ప్రజల ఇండ్లను కూల్చివేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పెద్దోడికి ఒకన్యాయం పేదోడికి ఒక న్యాయ మా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇల్ల నిర్మాణాలలో అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి కానీ సామాన్య ప్రజల మీద హైడ్రా ముసుగులో కూల్చివేతలు ఏమిటని ప్రశ్నించారు. అలాగే నూతనంగా నిర్మించిన సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, కౌన్సిలర్లు పేర్ల సత్యం, బట్టు సునీల్, ఫయిం, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, జాల వినోద్, సనావుద్దీన్, అతిక్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చైతన్యానికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ

**- అదనపు కలెక్టర్ పి. రాంబాబు**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కులకోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ మహిళా చైతన్యానికి ప్రతీక అని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం కళాప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, కలెక్టరేట్ ఏ. ఓ.హన్మంత రావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామ శివారు వెంకటేశ్వర స్వామి గుట్ట మీద ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గురువారం మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుని వయసు సుమారు 35 సంవత్సరాలు ఉంటుందని, ఆచూకీ తెలిసినవారు ఎస్సై జగిత్యాల రూరల్ 8712656822 సీఐ జగిత్యాల రూరల్ 8712656816కు సంప్రదించాలన్నారు.

## లైబ్రరీని సందర్శించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్ర లైబ్రరీని జగి త్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గురువారం సందర్శించారు. ఇటీవల లైబ్రరీ సందర్శించిన ఎమ్మెల్యేకు నిరు ద్యోగ యువత సుదూర ప్రాంతాల నుండి వచ్చే నిరుద్యోగులకు ఇబ్బందిగా ఉందని, మధ్యాహ్న భోజనం కల్పించాలని కోరగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం కల్పించి, లైబ్రరీని సందర్శించి,నిరుద్యోగ యువత తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపి,చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శకుంతల,మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్,నాయకులు ప్రభాత్ సింగ్ ఠాగూర్, చిట్ల మనోహర్, జంగిలి శశి,తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల విద్యాధికారికి టి.ఆర్.టి.ఎఫ్ నాయకుల సన్మానం

**సూర్య,రాయికల్**



మండల విద్యాధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీపతి రాఘవులుని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాయికల్ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీపతి రాఘవులు ఆధ్వర్యంలో మండల విద్యా వ్యవస్థ మరింత ప్రగతి పథంలో ముందుకెళ్లాలని నాయకులు ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లె చిన్నయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు ఎలిగ్గేటి రాజకిశోర్, నాయకులు ముక్కెర శేఖర్, గుట్ట సత్యనారాయణ, కూరగాయల సురేష్, మేరుగు ప్రగతి పాల్గొన్నారు.

## రామకృష్ణలో నైపుణ్య శిక్షణ శిబిరం

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రముఖ నైపుణ్య శిక్షణ సంస్థ దేశ్ పాండే ఫౌండేషన్, కాకతీయ సాండ్ బాక్స్ వారు గురువారం డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిబిరం నిర్వహించి విద్యార్థులకు పలు నైపుణ్యాంశములపై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కళాశాల యజమాన్యం దేశ్ పాండే ఫౌండేషన్‌తో పరస్పర ఒప్పందము కుదుర్చుకొని, తృతీయ సంవత్సర విద్యార్థులకు నిరంతరాయంగా శిక్షణా కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులను ఉద్యోగార్డులుగా దిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే సాధారణ విద్యతో పాటు, అదనపు నైపుణ్యాలు అవసరం అని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్ ,పీజీ కళాశాల ప్రిన్సిపల్ వెంకట రమేష్, ప్లేస్మెంట్ ఆఫీసర్ బి మల్లేష్ మరియు దేశ్ పాండే ఫౌండేషన్ ప్రతినిధులు గోనె శేఖర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

**సూర్య జగిత్యాల**

గురువారం కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాంబాబు ఆమె ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి సాయి బాబా, ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్,ఆర్డీవో మధుసూదన్, ఏవో హన్మంత్ రావు, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పాల్గొన్నారు.

## లైబ్రరీ స్వీపర్‌కు ఎమ్మెల్యే సన్మానం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని లైబ్రరీలో పార్ట్ టైమ్ స్వీపర్‌గా పని చేస్తున్న గుండేటి మురళిని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గురువారం లైబ్రరీలో శాలువాతో ఘనంగా సన్మానించారు. గతంలో లైబ్రరీ పరిసర ప్రాంతాలు పిచ్చి మొక్కలు పెరిగి, చెత్తా చేదారంతో ఆ ప్రాంతం అంతా దుర్గంధ భరితంగా ఉంటుండగా ఒక సంవత్సరం నుండి పార్ట్ టైమ్ స్వీపర్ గా విధుల్లో కొనసాగుతున్న మురళి లైబ్రరీని స్వంత ఇంటిలా శుభ్రం చేస్తున్నట్టు లైబ్రరీకి వచ్చే విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సన్మానం చేసి అభినందించారు.

## కొండగట్టు అంజన్న భక్తుల కోసం షెడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చినం

**- ఆసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్**

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ ఫౌండేషన్ ద్వారా ఒక షెడ్డు నిర్మించి ఇస్తామని ఆసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం ఆయన కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. అరకొర సౌకర్యాలతో ఇబ్బందులు పడుతున్న భక్తులను దృష్టిలో ఉంచుకొని సొంత ఖర్చుతో తన తల్లి పేరుతో ఉన్న ఆసంపల్లి లక్ష్మీ ఫౌండేషన్ ద్వారా షెడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వాల్సిందిగా ఆలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం కొండగట్టు దేవస్థానం అభివృద్ధికి వందల కోట్లు ఇస్తామని హామీ పత్రం చెప్పి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని, కొండగట్టు దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరు చేసి భక్తుల కష్టాలు తీర్చాలని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి శ్రీధర్ బాబును ఆయన కోరారు . ఆసంపల్లి లక్ష్మీ ఫౌండేషన్ ద్వారా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆసంపల్లి శ్రీనివాస్ తెలిపారు .

## వృద్ధులకు ఆటల పోటీలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా గాయత్రీ అనాధాశ్రమము లో వృద్ధులకు ఆటల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వృద్ధులకు బాల్ బాస్కెట్,పచ్చీస్,వైకుంఠ పాళీ ఆటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంరక్షణ,పోషణ చట్టం పై అవగాహన కల్పించారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివేకానంద స్టేడియం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించే వాక్ దాన్ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోటీల్లో గెలుచుకున్న వృద్ధులకు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం, సంక్షేమ శాఖ సూపరెండేంట్ చంద్రమోహన్,ఎఫ్.ఆర్ ఓ.కొండయ్య,సఖి లీగల్ కౌన్సిలర్ లావణ్య, ఐసిడిఎస్ సూప్రవైజర్ లావణ్య,సీనియర్ సిటిజెన్ల నాయకులు వెల్మల ప్రకాష్ రావు,దేవేందర్ రావు,పబ్బా శివానందం,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 29వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, నాయకులు పెద్దూరి భరత్, రజక సంఘం అధ్యక్షులు మల్యాల కుమార్, రామడుగు రాజేష్, కోదురుపాక అనిల్, పుట్టపాక తిరుపతి, నేరళ్ల శ్రీనివాస్, కోదురుపాక అశోక్, పుట్టపాక రాజయ్య, అభిరామ్, కొల్లూరి నరేందర్, పుట్టపాక చందు, నరేందర్, జయందర్, గణేష్, గంగారాం, బుచ్చయ్య, శ్రీనివాస్, మోహన్, నల్లూరి మల్లేష్, ఆగయ్య, భూమయ్య, శేఖర్, సుమన్, అనిల్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## సింగరేణి సులబ్, నర్సరీ, ఓబీ, కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి

**- డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్ రెడ్డికి మెమోరాండం - ఐ.ఎఫ్.టీ. యూ బ్రహ్మానందం,వెంకన్న**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో సులబ్, నర్సరీ, ఓబీ, కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని సింగ రేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు డీ. బ్రహ్మానం దం, ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డైరెక్టర్ (పా) జి. వెంకటేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అంది ంచారు. 2023-24 వార్షిక లాభాలలో కాంట్రా క్టు కార్మికులకు సంబంధించి ఒక్కొక్కరికి రూ.5 వేలు చెల్లించాలనే నిర్ణయం ఆహ్వానించదగ్గ విషయం అయినప్పటికీ, సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న అన్ని రకాల కాంట్రాక్ట్ కార్మికులతో పాటు సులబ్ కార్మికు లు నిత్యం దుర్గంధం వెదజల్లే



ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ జీవిస్తున్నారని ఆయన తెలిపారు. పర్మనెంట్ కార్మికులకు, పర్మినెం ట్ కార్మికుల కుటుంబాలకు,బస్తీలో నివ సిస్తున్న ప్రజలకు కార్మికులకు సేవలు అందిస్తు న్నారని, నర్సరీ కార్మికులు మొక్కలు పెంచి పర్యా వరణాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తు న్నారని ఆయన తెలిపారు. ఈ రోజులలో పర్యావరణం అనేది చాలా ముఖ్యమైన అంశం, అలాగే ఓ.బి కార్మికులు బొగ్గును వెలికితీయ డంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, ఈ కార్మికులకు కూడా లాభాల్లో వాటా ఇవ్వాలని డైరెక్టర్ కు కార్మికుల కష్టాలను వివరించడం జరిగిందని ఆయన తెలిపారు.

## గోలి చిన్న చంద్రయ్య నేత్రాలు సజీవం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ నివాసి కీ.శే. గోలి చిన్న చంద్రయ్య నేత్రాలను వారి కుటుంబ సభ్యు లు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దానం చేశారు. గోలి చిన్న చంద్రయ్య ఈనెల 26న అనారోగ్యంతో మృతిచెందగా వారి బంధువులు గోలి శ్రీకాంత్,గోలి నరేష్ లు చంద్రయ్య కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు.వారు ఒప్పుకోవడంతో LVP technician గాజుల సతీష్ సహకారంతో కార్ని యాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగిందన్నారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు గోలి వెంకట నర్స య్య, గోలి రంగయ్య, కూతురు జ్యోతి, కుమ్మరికుంట పుష్ప-లింగయ్యలకు సహకరించిన క్యాతం మల్లేశం లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షు లు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు నూక రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు, చంద్రమౌళి,పృథ్విరాజ్‌లు అభినందనలు తెలిపారు.

## గుంజపాడుగులో వైద్య పరీక్షలు,స్వచ్ఛత హి సేవ

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం గుంజపడుగు గ్రామపం చాయతీలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లో భాగంగా పారిశుద్ధ్య పనులను, పంచా యతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ మందు లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మంథని డి.ఎల్.పి.ఓ సతీష్ స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా మంథని మండలం గుంజ పాడుగు గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గుంజపడుగు పంచాయతీ కార్యదర్శి,వైద్య సిబ్బంది పాలొగొన్నారు.

## విద్యార్థినిలకు హెల్ప్ లైన్ నెంబర్‌లపై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని రాఘవపూర్ జెడ్. పి .హెచ్ .ఎస్, పాఠశాలలో జిల్లా మహి ళా సాదికరిత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులుకు అవగాహన కల్పించారు. జిల్లా మహిళా సాదికరిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్, చెంద్రు స్వప్న, ఫైనా న్స్ లిటరసీ సేరు సంధ్యారాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పటు చేస న సంకల్ప్ 100 రోజుల కార్యక్రమంలో బాగంగా ఆడపిల్లల సంఖ్య రోజు రోజు కు తగ్గిపోతుందని, ఆడపిల్లల రేటును పెంచడం, మరియు శిశు మరణాల రేటును తగ్గించడమే బేటీ బచావో బేటీ పడవో ముఖ్య ఉద్దేశమని తెలిపారు.పిల్లల బధ్రత కొరకై పని చేసే హెల్ప్‌లైన్ నంబర్లు మరియు పోక్సో చట్టము,లింగ నిషేద చట్టము,బాల్య వివాహ నిషేద చట్టము,లింగ వివక్షత,ఋతుక్రమము,వ్యక్తిగతపరిశుభ్రత,క్లోత్ ప్యాడ్, వినియోగం, ఉప యోగాలు మరియు సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ కార్య క్రమం లో హెడ్మాస్టార్ బి.హనుమంతు ఉపాధ్యాయ బృందం,పిల్లలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన తాహసిల్దార్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును గురువారం కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎండి వకీల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యేను సన్మానించారు. ఆయన వెంట డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్ ఉన్నారు.

## సీసీఎంబిని సందర్శించిన గాయత్రీ విద్యార్థులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




గాయత్రి జూనియర్, డిగ్రీ విద్యా ర్థులు గురువారం సీసీఎంబి (సెం టర్ ఫర్ సెల్యులర్ మాలిక్యులర్ అండ్ బయాలజీ)హబ్సిగూడ హైదరాబాద్ ఓపెనింగ్ డే సందర్భంగా లైఫ్ సైన్స్ విద్యార్థులు సందర్శించా రు. దీనిలో భాగంగా విద్యార్థులు డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్, డిఎన్ఏ సిక్వెన్సింగ్, జినోమిక్స్ ,మ్యుటేషన్స్, స్పెక్ట్రాస్కోపీ ఈ పరిశోధనల గురించి అవగాహన పొందారు. గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సందర్శనాలు చేయడం వలన నైపుణ్యత, సృజనాత్మకత పెరుగుతుందని తెలియజేశారు.అధ్యాపకులు రాజు, ఆమని,స్పందన మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదల, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీహర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

చిన్నపిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీ హర్ష అన్నారు.జిల్లా కేంద్రంలోని అమర్ నగర్ లో గల జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలోని అంగన్వాడి 4వకేంద్రంలో గురువారం పిల్లలకు SSFP SAM MAM ఆధ్వర్యంలో పిల్లల ఆరోగ్యాన్ని డాక్టర్ శ్రీహర్ష సమక్షంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రేమలత,అంగన్వాడీ టీచర్లు మెహరున్నిసా, రేఖ, శ్రీదేవి,ఏఎన్ఎం సునీత, ఆశ వర్కర్, రాజమణి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్ద బొంకూర్ గ్రామం లో మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలమ్మ ఫోటోకి పూల మాల వేసి కేక్ కట్ చేసి నాటి దొరల పెద్దాందారి తనాన్ని ఎదుర్కొని బూ పంపిణీ చేసిన వీర వనిత అని కొనియాడారు. రజక కులం లో పుట్టి ఒంటరిగా పోరాటం చేసిన దీర వనిత గా ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు తోటపల్లి వెంకటేశం,మిట్టపల్లి కనకయ్య, బొడ్డుపెల్లి రాజేశం, పోచయ్య, రాజేశం, సంపత్, శ్రీనివాస్, రాకేష్‌ల, కల్వల తిరుపతి గౌడ్, ఆంజనేయులు, తోటపల్లి రాజేశం, అంజి,వెంకటేశం,బద్రి పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య మంథని**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత వీరనారీ చాకలి ఐలమ్మ 139 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, మంథని పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రజక సంఘం నాయకులు గురువారం వేరు వేరుగా జరుపుకున్నారు. ఈ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, కాయితి సమ్మయ్య, ఆరెపల్లి కుమార్, గొబ్బూరి వంశీ, ఇర్ఫాన్, కనవేనా శ్రీనివాస్, ఆసిఫ్ ఖాన్ మరియు రజక సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య, సమ్మయ్య, పోతరాజు సమ్మయ్య, పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు ప్రారంభించిన సీఐ సుబ్బారెడ్డి

**సూర్య ఓదెల**



మండలం కనగర్తి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలను సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ప్రారంభించా రు. ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లిని దర్శనం చేసుకున్న అనంతరం సి ఐ సుబ్బారెడ్డి, స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి లను ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల పరిరక్షణలో ప్రభుత్వ ప్రైవేటు ఆస్తుల పరిరక్షణలో మూడో నేత్రంగా చెప్పబడ్డ సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని నేర పరిశోధన లో సీసీ కెమెరాల వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఏదైనా ఆస్తి విధ్వంసం, ఆస్తి నష్టం, ప్రమాదాలు, యాక్సిడెంట్లు జరిగినప్పుడు నేర పరిశోధనలో కీలకంగా ఉంటాయని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు పాడుచేసే అవకా శం తక్కువ ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఆలయాల ఆవరణలో కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడం చాలా మంచి ఆలోచనని విశాలమైన ప్రాంతంలో పెద్దమ్మ తల్లి దేవాలయాలు నిర్మించుకోవడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం డైరెక్టర్లు చెట్ల శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాయల రాజేశం, పిట్టల సదయ్య,బండి కుమార్, పిట్టల కొమురయ్య, యాదగిర కిష్టయ్య, రాయుళ్ల ఓదేలు, దాసరి ఓదెలు, నేదురు సమ్మయ్య, పిట్టల రామయ్య, పెంద్యం లింగయ్య, రాయుళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు లేక ఇబ్బంది పడుతున్నాం

**సూర్య మంథని**



గత రెండు నెలలుగా జీతాలు లేక ఇబ్బం ది పడుతున్నామని మంథని పట్టణానికి చెందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల పార్ట్ టైం ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ కు వినతిపత్రం సమర్పించారు. ఉన్నత అధికారుల దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లి తమకు న్యాయం చేయవలసిందిగా వారు వేడుకున్నారు. రాష్ట్ర మొత్తం గత కొన్ని పాఠశాలలో మూడు నెలలు, మరి కొన్ని పాఠశాలలో రెండు నెలలుగా పార్ట్ టైం అధ్యాపకులకు జీతాలు లేక వారి కుటుంబాలు అగమ్య గోచరంగా ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా పార్ట్ టైం టీచర్లకు జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని వారు వినతిపత్రంలో సమర్పించా రు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం ఉపాధ్యాయులు పున్నం, అరవింద్, రమేష్, శ్రావణ్ కుమార్, రాజేష్, రమేష్, రాజమౌళి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, అనిత, లింగయ్య, ఆనంద్, రవీందర్, కార్తీక్, సదవలి, తదితరులు పాల్గొన్నారు

## గంగపురి సమీపంలో ఇసుక లారీ బోల్తా

**సూర్య మంథని**



పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధి గంగపురి సమీపంలోని రైస్ మిల్లు దగ్గర ఇసుక లారీ బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది.అడవి సోమనపల్లి నుండి కరీంనగర్‌కు ఇసుక లోడుతో వెళ్తున్న లారీ గంగపురి గ్రామ సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న తాడి చెట్టును ఢీ కొట్టి బోల్తా పడింది,డ్రైవర్? మద్యం మత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరి గిందని స్థానికులు చెబుతున్నారు.సమాచారం అందుకున్న స్థానికులు, తోటి లారీ డ్రైవర్లు, క్యాబిన్‌లో చిక్కుకున్న లారీ డ్రైవర్‌ను బయటకు తీశారు. అదృష్టవసత్తు లారీ డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## బి ఎఫ్ ఎస్ ఐ కోర్సుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని ఎంపిక

**సూర్య మంథని రూరల్**

బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ స్కిల్ ప్రోగ్రాం కోర్సును రాష్ట్రంలోని డిగ్రీ,ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు పొందేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ కోర్సును 20 డిగ్రీ కళాశాలలో, 18 ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృష్ణ హాజరైనారు.ఈ స్కిల్ ప్రోగ్రాంకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనినీ ఎంపిక చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా తెలియజేశారు. ఈ స్కిల్ ప్రోగ్రాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో ఏర్పాటు చేయడానికి కృషి చేసిన మంథని ఎమ్మెల్యే మరియు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి, కళాశాల విద్యా కమిషనర్ దేవసేన గారికి, కళాశాల విద్య ఉన్నత అధికారులకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథని ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజ,అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్టోబర్ 2 నుండి శ్రీ దుర్గాభవానీ శరన్నవరాత్రోత్సవాలు

## - ఉత్సావాల కరపత్రాలను ఆవిష్కరించిన పురాణం మహేశ్వర శర్మ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



త్రిమూర్తులకు శక్తి ప్రదాత. త్రిలోకేశ్వరి సకలాభీష్ట ప్రదాయిని శ్రీదుర్గాభవానీ శరన్నవరాత్రోత్సవాలు అక్టోబర్ 2 బుధవారం నుండి 13 ఆధివారం వరకు కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత శ్రీదుర్గాభవానీ దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ తెలిపారు. గురువారం ౹శరన్నవరాత్రులకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నవరాత్రోత్సవాల కార్యక్రమాల గురించి వివరించారు. నవరాత్రులలో భాగంగా 2వ తేది బుధవారం ఉదయం 5.30కి అమ్మవారికి విశేష ద్రవ్య ఫలపంచామృత మహాభిషేకాలు, విశేష హారతులు, ద్వజారోహణతో ఉత్సవాలు ఆరంభమై 3వ తేది గురువారం ఉదయం 6.30కి గురు వందనం, గోపూజ, పుణ్యాహవాచనం, గ్రహారాధన, కలశస్థాపన, చండీపారాయణ చతుష్టష్యుపచారపూజ, చండీహెూమం, మంగళహారతి, కన్యాసువాసినీ పూజలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఆమ్మవారు బ్రహ్మీ అలంకరణలో హంస వాహనంపై భక్తులకు దర్శనమిస్తారని సాయంత్రం బతుకమ్మ, పల్లకీ సేవ, కోలాటం, రాజోపచార పూజలు జరుగుతాయని ఆయన తెలిపారు. 4న మహేశ్వరీ అలంకరణలో నంది వాహనంతో, 5న కౌమరీ అలంకరణలో నెమిలి వాహనంతో, 6న వైష్టనీ అలంకరణలో గరుడ వాహనంతో, 7న లలిత త్రిపుర సుందరిగా కామేశ్వరుడి వాహనంతో, 8న ఇంద్రాణి అలంకరణలో ఐరావత వాహనంతో, 9న సరస్వతీ అలంకరణలో హంస వాహనంతో, 10న దుర్గా అలంకరణలో సింహావాహనంతో, 11న అన్నపూర్ణ అలంకరణలో, 12 శనివారం విజయ లక్ష్మి అలంకరణలో గజవాహనంతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని, చండీహెూమం మహాపూర్ణాహుతి , సాయంత్రం దసరా వేడుకలు, జమ్మిపూజ, రాంలీల జరుగుతుందని ఆయన వివరించారు. 13 ఆదివారం అర్ధనారీశ్వర అలంకరణలో నంది, సింహ వాహనలతో అమ్మవారు దర్శనమిస్తారని, ఉదయం 11 గంటలకు దుర్గాభవానీ సందరేశ్వరుల పట్టాభిషేకం, రథోత్సవం జరుగుతుందని ఆయన తెలిపారు. నవరాత్రులలో ప్రతి రోజు ఉదయం చండీహెూమం, శ్రీచక్రపూజ, చతుష్టష్యుపచార పూజ, విశేష హారతి, పూర్ణాహుతి, కుంకుమార్చనలు, చండీపారాయణం, సహస్ర నామార్చన తదితర పూజలు జరుగుతాయని ఈ ఉత్సావాలలో భక్తులు పాల్గోని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. కరపత్రాల ఆవిష్కరణలో ఆలయ వ్యవస్థాపక అ్యధ్యక్షులు వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి వేములవాడ ద్రోణాచారి, కమిటి బాధ్యులు నీరుమల్ల తిరుపతి, శానగొండ మధుసూదన్, బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి బాధ్యులు రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్ పాల్గోన్నారు.

## రాంలీలా మైదాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని రాంలీలా మైదానాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం సాయంత్రం సందర్శించారు.ఎస్సారెస్పీకి చెందిన ఈ మైదానంలో విజయ దశమి వేడుకలను నిర్వహించడం ఆనవాయితీ వస్తోంది.ఈ సంవత్సరం కూడా ఈ మైదానంలో దసర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించతలపెట్టిన నేపథ్యంలో ఎమ్మెల్యే మైదానాన్ని పరిశీలించారు.మైదానం అంతటా తిరిగి ఎక్కడెక్కడ ఏ విధమైన ఏర్పాట్లు చేయాలో దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులకు తగు సూచనలు చేశారు. దసరా వేడుకలను ముఖ్యంగా సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడకి తరలి వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెంట దసరా ఉత్సవ కమిటీ కన్వీనర్ కుంట రాజేందర్ రెడ్డి, కో–కన్వీనర్ గవ్వ రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, ఎస్.కొండల్ రావు, మాచర్ల ఆంజయ్య, బుధారపు శ్రీనివాస్ , తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి, గూడ కమలాకర్, దుర్గా ప్రసాద్, రఘునాథ రావు మహాత్మనగర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరికి రెండు రహదారులున్న రోడంత బురదమయం

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో శంకరపట్నం నుంచి అంబాల్ పూర్ పోయే రహదారిలు రెండు ఉన్నప్పటికీ రోడ్ అంతా గుంతలు గుంతలుగా బురదమయంగా మారింది.ఇది రెండు దారులు ఉన్న ఒక్కటి కూడా పనికి రావడం లేదు అంబాలపల్లి నుంచి కేశవపట్నం పోవాలి అంటే అంబాల్ పూర్ తాడికల్ వంకాయ గూడెం కేశపట్నం చేరుకోవాల్సి వస్తుంది దీంతో విద్యార్థులు వృద్ధులు చిరు వ్యాపారస్తులు వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ రెండు రహదారులు ఉన్న ప్రయోజనం లేకపోయింది గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో సక్రమంగా పని జరగలేదు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వల్ల ఈ పనులన్నీ అపరిచితంగానే ఉన్నాయి, విద్యార్థుల పాఠశాలకు వెళ్లాలంటే పై మార్గం ద్వారానే ఎల్లవలసి వస్తుంది ఈ రెండు రహదారులు వర్షం వస్తే చినుకుపడ్డ రోడ్ అంతా చిత్తుడై గుంతల మయంగా మారుతుంది. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామాల మాజీ సర్పంచులు కోరుతున్నారు.

## నేషనల్ యూనిక్ అవార్డు-2024

**సూర్య, వీణవంక**



స్నేహ ఆర్ట్ అకాడమీ, శ్రీ స్వరవాణి కల్చరల్ ఆర్ట్ అకాడమీ సోషల్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో అందించే నేషనల్ యూనిక్ అవార్డు–2024కు అవార్డులకు వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి, గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్, కొలిపాక రామస్వామి (గాయకులు) రామాయణం పంతులు, చల్లూరు గ్రామానికి చెందిన తాండ్ర శంకర్ గాయకులు, మాజీ ఎంపిటిసిలు కళారంగానికి వీరు చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు వ్యవస్థాపకులు మామిడిపల్లి రాజాబాబు, కొట్టే నాగరాజులు తెలిపారు. కాగా ఈనెల 29న మహతి ఏసి ఆడిటో రియం తిరుపతి ఆంధ్ర ప్రదేశ్ లో ఈ అవార్డులను స్వీకరించనున్నారు. నేషనల్ యూనిక్ అవార్డు 2024 ఎంపిక చేసిన వ్యవస్థాపకులకు, ఆర్గనై జర్స్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## హుజురాబాద్ ఎంఈఓగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నూతన మండల విద్యాధికారిగా భూపతి శ్రీనివాస్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సింగాపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీనివాస్‌ను మండల విద్యాధికారిగా కేటాయిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడంతో ఆయన అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఆయన ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, సిఆర్పిలు పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విడపు శ్రీనివాస్, ప్రదీప్, సారాబుడ్ల మహేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి, బొరగాల తిరుమల, శోభా రాణి, ఎంఆర్సి సిబ్బంది గూండా రాజిరెడ్డి, అమరేందర్ గౌడ్, రవిబాబు, దామోదర చారి, జ్యోతి, మధు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**సూర్య గన్నేరువరం**



మానకొండూర్ శాసనసభ్యులు శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన కాల్వ మల్లయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరి చేయబడినటువంటి 14 వేల రూపాయల చెక్కును అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం,మండల ఉపాధ్యక్షులు ఎర్రల రాజయ్య,మండల ప్రధాన కార్యదర్శి బొల్లి రవీందర్,నాయకులు చాడ సతీష్ రెడ్డి,హన్మండ్ల శ్రీనివాస్ రెడ్డి,కురుమెల్లి రమేశ్,కల్లూరి రాము,తమ్మనవేని కొమురయ్య,రెవోజి కృష్ణమాచారి,తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయం పై అవగాహన

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కనుకులగిద్దె రైతు వేదిక కార్యాలయంలో గో ఆధారిత సేంద్రియ వ్యవసాయంపైన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గో సంరక్షక్ సేవా సమితి ప్రతినిధి వుట్కూరి రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ గోవు ఆధారిత వ్యవసాయం వల్ల గోవుల సంతతి పెరగడంతో పాటు నేల ఆరోగ్యం, పంట ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సేంద్రియ వ్యవసాయం చేస్తున్న చొప్పదండి గ్రామ రైతు మల్లికార్జున్ రెడ్డి తన అనుభవాలను వివరించారు. కెవికె శాస్త్రవేత్త విజయ్, హుజురాబాద్ ఏఓ సిహెచ్ భూమిరెడ్డిలు సేంద్రియ వ్యవసాయంలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆత్మ చైర్మన్ కంకణాల రమేష్ రెడ్డి, ఏఈఓ నిఖిల్ కుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి తుడి లచ్చన్న ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో నివాసముంటున్న బుర్ర రాజు (35 )ఇటీవల మృతి చెందాడు.రాజుకు ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు.రాజు ఆకస్మికం మరణం చెందగా వారిది నిరుపేద కుటుంబం కావడం తో ఆ కుటుంబం వీధిన పడే పరిస్థితి ఏర్పడింది.ఈ ఘటన పై గంగాధర మండల మల్లాపూర్ గ్రామానికి చెందిన సామాజికవేత్త తూడి లచ్చన్న స్పందించి ఆ నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.అలాగే వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన లచ్చన్నను స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బైరి శ్రీధర్,బత్తుల లక్ష్మీనారాయణ, మనోహర్, రాజశేఖర్, పెద్ది మహేష్, బొంగోని రాజు,కర్ర కాంతం, సంపత్,తిరుపతిచారి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబంపై పోలీసుల పెద్ద మనసు

### - మానవత్వం చాటుకున్న పోలీసులు

**సూర్య, హుజురాబాద్**



సమాజంలో విలువలు తగ్గిపోయి, స్వార్థం పెరిగిపోయి మానవత్వం కోల్పోతున్న సమయంలో ఒక పేద కుటుంబంలోని కుటుంబ యజమాని మృతి చెందితే మేమున్నామంటూ హుజురాబాద్ పోలీసులు పెద్ద మనస్సు చేసుకొని ఆ కుటుంబానికి అపన్న హస్తం అందించారు. వివరాల్లోకెళ్తే హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామంలో కోట లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందితే ఆ కుటుంబానికి అంత్యక్రియలకు కూడా డబ్బులు లేకపోతే విరాళాలతో అంత్యక్రియలు జరిగిన సంగతి తెలిసిందే. పత్రికల ద్వారా విషయం తెలుసుకున్న హుజురాబాద్ పోలీసులు కూడా మేమున్నాం అంటూ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. గురువారం హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ ఆధ్వర్యంలో లక్ష్మణ్ కుటుంబానికి నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ లక్ష్మణ్ ఘటన తమను చాలా బాధకు గురి చేసిందని అన్నారు. లక్ష్మణ్ కుటుంబానికి అండగా ఉంటామని, వారి పిల్లల చదువుకు పోలీసుల తరఫున సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి హెల్త్ క్యాంప్

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిఓ మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల పంపిణీ

**సూర్య - కథలాపూర్**

మండలంలోని పోసానిపేట గ్రామానికి చెందిన మారెల్లి లక్ష్మి కుటుంబంకు గురువారం ఉదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల అందజేశారు.ఆమే భర్త ఆరు సంవత్సరాల క్రితం చనిపోగా, ఇటీవల కొడుకు ఆత్మహత్య చేసుకోని చనిపోయాడు. ఇంటికి పెద్ద దిక్కు అయినా ఇద్దరు చనిపోవడంతో అనాధ అయిపోయింది. విషయం తెలుసుకొని ఉదయం ఫౌండేషన్ ద్వారా 25 కిలోల బియ్యంతో పాటు 15 రకాల నిత్యవసర వస్తువులు, కొంత నగదు ను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వారికి ఆమే కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు ,తీగల మధురెడ్డి, నరేష్, గాంధారి నాగరాజు, నాగేందర్, మాజీ సర్పంచ్ ఎంజీ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్యాల రమేశ్, మాజీ ఉప సర్పంచ్ బత్తుల అశోక్, బత్తుల రవి,తిరుపతి, ఆకుల రాజేందర్, డాక్టర్ తిరుపతి, దొంతి మధు,పంచతి బాలరాజు తడితడితరులు ఉన్నారు.

# కేశవరావు-లక్ష్మీ బాయి జ్ఞాపకార్థం నిర్మించిన ప్రాథమిక పాఠశాల

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించిన మాజీమంత్రి కేటీఆర్**

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం కొదురుపాకలో మాజి మంత్రి కేటీఆర్ వారి అమ్మమ్మ తాతయ్యల జ్ఞాపకార్థం నిర్మించిన ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్‌తో కలిసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులతో పాటు డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల భవన ప్రారంభోత్సవానికి కేటీఆర్ రాగా మాజీ ఎమ్మెల్యే తో పాటు టిఆర్ఎస్ నాయకులు కేటీఆర్‌కు పూలబొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ కోదురుపాకకు రాజకీయ పరంగా రాలేదని ఈ ఊరు మనవడిగా వచ్చానని అన్నారు గతంలో ఈ ఊరికి మనవ డిగా వచ్చిన జ్ఞాపకాలు ఉన్నాయని గతంలో వాగు పొంగితే నీళ్లలో నడిచి వచ్చి వాళ్ళమని రిక్షాలు ఎక్కి ఇంటికి పోయే వాళ్ళమని గుర్తు చేసుకున్నారు అప్పర్ మానేరులో నానమ్మ ఊరు లోయర్ మానేరులో మరో అమ్మమ్మ ఊరు కోదు



రుపాకలో సొంత అమ్మమ్మగారి ఊరు పోవడం బాధాకరం అని నిర్వాసితుల బాధలు తెలుసునా అని అన్నారు ప్రభుత్వం మిగతా సమస్యలను పరిష్కరిస్తుందని దానికి తన వంతు సహకారం ఉంటుందని అన్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడి పల్లి సత్యంతో కలిసి ప్రభుత్వ దిష్టికి సమస్యలు తీసుకెళ్లి ఆ సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు. అమ్మమ్మ తాతయ్యలు నిర్మాణంతో వారి ఆత్మకు శాంతి సంతోషిస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే కొదురుపాకలో గుడి నిర్మాణాన్ని సైతం పూర్తి చేసి త్వరలోనే ప్రారంభించుకుందాం అని అన్నారు. అంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కేటీఆర్ వారి అమ్మమ్మ తాతయ్యల పేరు మీద పాఠశాల నిర్మించడం అభినందనీయమని అన్నారు. గత ప్రభుత్వంలో విద్యపై దృష్టి పెట్టకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి సారించి విద్యాశాఖను తన దగ్గర ఉంచుకున్నారని అన్నారు రాబోయే రోజుల్లో పాఠశాలలో బలోపేతం చేస్తూ విద్యార ంగాన్ని ముందు స్థాయిలో ఉంచుతారని అన్నా రు. కొదురుపాకలో దేవాలయ అభివృద్ధికి దేవా లయ నిర్మాణాలకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ అరుణా రాఘ వరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకట రమణారా వు, మాజీ జెడ్పిటిసి ఉమా కొండయ్య, వన్నెల రమణారెడ్డి, మహమ్మద్ అజ్జు, గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మకు బీఆరెస్ శ్రేణుల నివాళి

**సూర్య వేములవాడ**




వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వ ర్యంలో వీర వనిత "చిట్యాల (చాకలి) ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా "ఐలమ్మ" విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనో హర్ రెడ్డి, రూరల్ మండల సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, యాదగిరి ప్రసాద్ రావు, కౌన్సిలర్లు నరాల శేఖర్, సిరిగిరి చందు, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, కొండ నర్సయ్య, వెంగల శ్రీకాంత్ గౌడ్, రజక సంఘం రూరల్ అధ్యక్షులు మొగిలి అంజయ్య, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవ య్య,మాజీ సర్పంచులు పిట్టల వెంకటేష్, వెంకట్ రెడ్డి, సోమినేని బాలు, మ్యాకల శ్రీనివాస్,పోతు అనిల్, దేవరాజు, ప్రేమ్ చారీ, పర్వేజ్,అసద్, రఫీ,రమేష్, నర్సయ్య,రజక సంఘం సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నేరెళ్ల సింగిల్ విండో మహాజనసభ

**సూర్య తంగళ్లపల్లి**



జిల్లెల్ల గ్రామంలో నేరెళ్ల సింగిల్ విండో ఆధ్వర్యంలో మహాజన సభ ను సింగల్ విండో కార్యాలయం ఆవరణలో చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు రుణాలు,ఎరువులు సకాలంలో అందించడం జరు గుతుందని,త్వరలో రైతులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకొ స్తామని,రైతులందరూ సంఘం సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా నియమింపబడిన ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు రవీం దర్ రావు, రాజయ్య,రాజిరెడ్డి,అబ్బాడి అనిల్ రెడ్డి,గణేష్ గౌడ్,బాలరాజవ్వ, మంద నారాయణ,సీఈఓ అజయ్,కార్యాలయ సిబ్బంది ఆంజనేయులు, రాజయ్య,వెంకటేష్,సొసైటీ పరిధిలోని ఏడు గ్రామాల ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**సూర్య రుద్రంగి**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమ పోరాట ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రుద్రంగి మండల కేంద్రంలో గురువారం ఘన ంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి రజ క సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో రజక సంఘం నాయకులు లింగంపెల్లి శంకర్, లింగంపెల్లి గంగా ధర్, లంకసారి శ్రీనివాస్, గంగారాజం, నరేష్, జయంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాధికారి

**సూర్య గంభీరావుపేట**



పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలలను మండ ల విద్యాధికారి సంటి గంగారాం ఆకస్మి కంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాల లో ఉపాధ్యాయుల పనితీరు విద్యా ర్థుల సంఖ్య, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజనంలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం వ్యక్తం చేసినట్టు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఫోక్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఎన్నిక

**- అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీక్**

**సూర్య వేములవాడ**



వేములవాడ ఫోక్ ప్రొడ్యూసర్స్ అసోసి యేషన్ కార్యవర్గాన్ని గురువారం ఎన్ను కున్నారు. అధ్యక్షుడుగా మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులుగా తాండ్రయాల తిరుపతి, దుర్గం మహేష్, ప్రధాన కార్యదర్శిగా రంగు అనిల్ గౌడ్ నియా మకం అయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్ మాట్లాడు తూ తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి, నిర్మాతల సమస్యల పరిష్కారంకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. నూతన ఫోక్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ కార్యవర్గంకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో కేజీ టు పిజి క్యాంపస్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యా ర్థులకు కంటి పరీక్షలు జిల్లా వైద్యా ధికారులు ప్రకాష్ నిర్వహించారు. పరీక్షలలో దృష్టిలోపాలు ఉన్నట్లు గుర్తించిన పిల్లలకు అవసరమైన చికిత్సకు సంబంధించి ఆరోగ్యమైన కంటికి తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రాధాన్యంగా సూచనలుచేశారు. ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం దృష్టి సమస్యలను త్వరగా గుర్తించడం ద్వారా వారి శారీరక మానసిక అభివృద్ధికి ఎంతో కీలకమ వుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిధ పోరాట నిప్పు కణిక చాకలి ఐలమ్మ

**సూర్య గంభీరావుపేట**



భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాం గ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరిం చుకొని మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు, సెస్ డైరెక్టర్ నారాయణరావు మాజి జడ్పీటీసీ మల్లుగారి నర్సయ్య గౌడ్ కాంగ్రెస్,బిఆర్ఎస్,బీజేపీ పార్టీల అధ్యక్షులు హమీద్ వెంకటస్వామి గౌడ్ గంట అశోక్ పలువురు నాయకులు ఆమె విగ్రహానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షులు మహేందర్ మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి మాజీ ఉపసర్పంచ్ నాగరాజుగౌడ్ లింగం యాదవ్ గంధ్యాడపు రాజు పార్థ సారతి శర్మ శేఖర్ గౌడ్ బండ రమేష్ మీను ఎగదండి రవి వహిద్ మండల రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**- సముద్ర లింగపూర్‌లో ఐలమ్మ జయంతి వేడుకలు**

గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో మాజీమాజి సర్పంచ్ రాజిరెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల దేవి మహేష్ మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజారామ్ మాజీ ఎంపిటిసి పరుశరాములు రజక సంఘం అధ్యక్షులు మల్లేశం స్వామి కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న తెలంగాణ ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్ల సమావేశం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్ల సమావేశం ఈనెల 29న హైదరాబాద్లో జరగనున్నట్లు రాజన్న సిరిసిల్ల ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లే రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న ఆదివారం హైదరాబాద్లోని త్యాగరాయ గాన సభ ఆవరణలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల యూనియన్ నాయకులతో పాటు రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూటర్లకు అక్కడి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించి తెలంగాణలో కూడా ప్రభుత్వం అలా ంటి సంక్షేమ పథకాలు అందివ్వాలని కోరనున్నట్లు ఆయన తెలిపారు. అక్టో బర్ 15న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆహ్వానించడంపై కూడా ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రం లోని అన్ని జిల్లాల ముఖ్య నాయకులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు

## పోచమ్మ ఆలయ పునర్ నిర్మాణనికి చందా అందజేసిన జోగినపల్లి శ్రీనివాసరావు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు సొంత బావమరిది జోగిని పల్లి శ్రీనివాసరావు తండ్రి కేశవరావు గురు వారం గ్రామ దేవత పోచమ్మ తల్లి ని దర్శించుకుని నిర్మాణ పనులు అడిగి తెలుసుకున్నారు .అనంతరం చందాగా (1,00,000) లక్ష రూపాయలు అందజేశారు. సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు ,ప్రజలు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్ పర్సన్‌ను సన్మానించిన ప్యాక్స్ పాలకవర్గం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల ప్యాక్స్ కార్యాలయంలో సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సాగౌడ్‌లను సిరిసిల్ల ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్,వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి,పాలకవర్గ సభ్యులు సిరిసిల్ల ఫాక్స్ కార్యాలయంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ బైరి ప్రభాకర్, గడిల సురేష్, బి.శ్రీధర్ రావు, బండి దేవేందర్ యాదవ్, సీఈవో బుర్ర నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేతన్నలపై మొసలి కన్నీరు కారుస్తున్న కేటీఆర్

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - మరో పదేళ్లయిన బిఆర్ఎస్ కు అధికారం రాదు

## - గత ప్రభుత్వ హయాంలో అవినీతిని బయటపెడతాం. - హైడ్రాతో కబ్జాకు గురైన భూములను విడిపిస్తున్నాం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నేత కార్మికులపై మొసలి కన్నీరు కారుస్తున్నాడని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నేతన్నలకు పెట్టిన బకాయిలపై సారీ చెప్పాల్సిందిపోయి,కేటీఆర్ తమ ప్రభుత్వంపై అర్ధరహిత విమర్శలు చేస్తున్నాడని మండిపడ్డారు. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మొగోడు అయితే అంటూ కేటీఆర్ సంబోధించడానికి ప్రస్తావించిన ఆది శ్రీనివాస్,రేవంత్ రెడ్డి ముమ్మాటికి మొగుడేనన్నారు. ఆయన మొగోడు కాబట్టే పదేళ్ల బిఆర్ఎస్ సర్కార్ లో జరిగిన అవినీతి,అరాచకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వాన్ని గద్దె దించాడని స్పష్టం చేశారు. తమ ముఖ్యమంత్రిని బిఆర్ఎస్ నాయకులు ఒకటి అంటే తాము నాలుగు అంటామని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు. అధికారం కోల్పోయినా కేటీఆర్ కు అహంకారం, పొగరు తగ్గలేదని మండిపడ్డారు. తన పైన కోపంతో నేతన్నలకు అన్యాయం చేశారన్న కేటీఆర్ వ్యాఖ్యలను ప్రస్తావిస్త, తమకు కేటీఆర్ పై కోపం ఏమీ లేదని అన్నారు. ప్రజలకే కేటీఆర్ పై కోపం వచ్చి గద్దె



దించారన్న విషయం గుర్తించాలని పేర్కొన్నారు. తనతోపాటు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులైన పోన్నం ప్రభాకర్,దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంటి నాయకులందరూ సిరిసిల్ల నేత కార్మికులకు అన్ని విధాలా న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు. కేటీఆర్ గద్దె దిగిపోయినా నేత కార్మికులకు సంబంధించిన పథకాలన్నీ కొనసాగుతున్నాయన్న ఆది శ్రీనివాస్, ఇప్పటికే బతుకమ్మ చీరల బకాయిలు విడుదల చేయడంతో పాటు యార్న్ సబ్సిడీ, త్రిఫ్ట పథకాల నిధులను విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నేత కార్మికులను ఆదుకునేందుకు ఎనిమిది కోట్ల మీటర్ల నాణ్యమైన చీరలు ఉత్పత్తి చేసి, కోటి 30 లక్షల మంది స్వశక్తి సంఘాల మహిళలకు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్న విషయం ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో మహిళలను గౌరవించి,వారికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతుంటే కేటీఆర్ ఓర్వలేకపోతున్నాడని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేకపోతున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా కేటీఆర్ అర్ధరహిత ఆరోపణలు చేసే వైఖరి వీరనాడాలని, ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని ఆది శ్రీనివాస్ హితువు పలికారు. మాటిమాటికి ఉప ఎన్నికలు వస్తాయని అంటున్న కేటీఆర్ గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన విషయాన్ని మరిచిపోయారా అని ప్రశ్నించారు. మరో 10 ఏళ్ల పాటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి అధికారం వచ్చే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఆయన తేల్చి చెప్పారు. రేషన్ డీలర్ల నియామకంలో ఆరోపణలపై దృష్టి సారిస్తామన్న ఆయన,బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని త్వరలోనే బయటపెడతామన్నారు. హైడ్రా పై కేటీఆర్ ఆరోపణలు ఖండించిన ఆది, బిఆర్ఎస్ హయాంలో కబ్జాకు గురైన భూములను తిరిగి కాపాడుతున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుమల స్వరూప, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతుల కోసం ధర్నా

## - ప్రభుత్వం ఎన్ఓసి ఇవ్వాలని ఆందోళన - నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతులు ఇవ్వాలంటూ గురువారం మల్కాపూర్, చింతకుంట ప్రాంతంలో కేటాయించిన ప్లాట్ల వద్ద జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నాకు దిగారు. అనంతరం మల్కాపూర్ నుండి చింతకుంట వరకు బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అర్హులైన 118 మంది జర్నలిస్టులకు ఇల్లు నిర్మించుకునేందుకు నివేషణ స్థలాన్ని కేటాయించి పట్టాలు ఇవ్వగా అందులో ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఎన్ఓసి ఇవ్వకపోవడంతో జర్నలిస్టులు ఆందోళన బాట పట్టారు. ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ పట్టాలు ఇచ్చి ఇప్పుడు నిర్మాణాన్ని అడ్డుకోవడం సమంజసం కాదని అన్నారు. జిల్లా మంత్రులు, అధికార యంత్రాంగం ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించి తాము ఇళ్లు నిర్మించుకునేందుకు ఎన్ఓసితో పాటు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.



# మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను యువత కాపాడాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మన దేశ సంస్కృతి సంప్రదాయాలను యువత కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి యువతను కోరారు.జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు.సామాజిక సేవలో కృషి చేసిన యువజన స్వచ్ఛంద మహిళ సంఘాల సభ్యులకు మేమంటోళ్లను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా యువజన ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన వారికి మేమంటోలు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి స్వామి వివేకానంద చిత్రపటాన్ని యువజన సంఘాల సభ్యులు ఇవ్వడం జరిగింది. జిల్లాలోని కళాకారులు ప్రదర్శించిన యువజన ఉత్సవాలకు మంచి స్పందన లభించింది.జిల్లాలోని కళాకారులు తమ కలలను ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ వి.రాంబాబు యువజన అవార్డు గ్రహీతలు కళింగ శేఖర్, సత్తినేని శ్రీనివాస్, అలువల విష్ణు యువజన స్వచ్ఛంద మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# సాయుధ పోరాటాలకు స్ఫూర్తి . ఐలమ్మ

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి నివాళులుర్పించారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాయుధ పోరాట కాలంలోనే తన హక్కుల సాధన కోసం, చట్టం పరిధిలో, కోర్టుల్లో న్యాయం కోసం కొట్లాడిన గొప్ప ప్రజాస్వామికవాది చిట్యాల ఐలమ్మ అన్నారు. తెలంగాణ స్వాతంత్రోద్యమంలో, నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు . తెలంగాణ స్వాతంత్రోద్యమ సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యతని, వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు రావు, A.O శశికళ, డిఎస్పీ రవీంద్ర కుమార్, DCRB, SB ఇన్స్పెక్టర్లు , శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్.ఐ లు రామక్రిష్ణ, వేణు, RSIలు,DPO కార్యాలయం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ పర్మిషన్లపై అడిషనల్ కలెక్టర్ విచారణ

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారిన అప్పారావుపేట అక్రమ వెంచర్ లో ఇండ్ల పర్మిషన్ల పైన గురువారం అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి విచారణ జరిపారు. గురువారం సూర్య దిన పత్రికలో అప్పారావు పేట అక్రమ లే అవుట్ లో పర్మిషన్లు రద్దు చేసి కార్యదర్శిని సస్పెండ్ చేయాలి అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాధు చేసిన రవీందర్ రెడ్డి అనే శీర్షిక ప్రధానంగా ప్రచురణ కావడం జరిగింది. దీనికి వెంటనే స్పందించిన అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి గురువారం లే అవుట్ కి స్వయంగ వెళ్ళి విచారణ చేశారు. డిపివో, ఎంపిడివో, ఎంపివో సమక్షలొ జరిగిన విచారణలో అక్రమంగా పర్మిషన్లు ఇచ్చారని గ్రామ పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు తప్పు ఒప్పుకున్నాడు. ఎలాంటి పబ్లిక్ నోటీసు ఇవ్వకుండానే 24 గంటల్లో 17 ఇండ్ల పర్మిషన్లు ఇచ్చానని తెలిపాడు. ఒక్క వ్యక్తి పేరు మీద (8) ఎనిమిది ఇంటి నిర్మాణం పర్మిషన్లు ఇచ్చినట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన మండల స్థాయి అధికారి బంధువుకు కూడా ఈ అక్రమ వెంచర్లలొ పర్మిషన్ ఇచ్చినట్లు గ్రామస్తులు ఆరోపించారు. విచారణ జరిపిన అడిషనల్ కలెక్టర్ నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి చర్యలు తీసుకుంటామన్నారు. విచారణ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పర్మిషన్లలో లక్షల రూపాయలు చేతులు మారాయని గ్రామస్తులు ఆరోపించారు. అక్రమ వెంచర్లు నిర్మించడం వల్ల గ్రామ పంచాయతి భారీగా అదాయం నష్టపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి, డిపివో రఘువరన్, ఎంపిడివో స్వరూప, ఎంపివో వాసవి, గ్రామ పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు, రేకులపల్లి రవీందర్ రెడ్డి,పవన్, గంగారెడ్డి,తిరుపతిరెడ్డి, అంజి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు అని కొనియడారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ బీసీ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# హూవర్ డ్యామ్ జల విద్యుత్ స్ఫూర్తితో రాష్ట్రంలో మెరుగైన పద్ధతులు, రక్షణ చర్యలు

## -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు వ్యాఖ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

అమెరికాలోని నేవడ, అరిజోన రాష్ట్రాల సరిహద్దుల్లో కొలరాడో నదిపై ఎనిమిది దశాబ్దాల క్రితం నిర్మించిన అతిపెద్ద జల విద్యుత్ ప్రాజెక్టు హూవర్ డ్యామ్ ఎంతో ఆదర్శవంతమైందని, ఇక్కడి నీటి వినియోగం, అమలవుతున్న రక్షణ చర్యలు ఆచరించదగినవని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. అమెరికాలో అధికారిక పర్యటనలో ఉన్న ఆయన బుధవారం నాడు రాష్ట్ర ప్రతినిధి బృందం లో గల ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ నేనావత్ బలరాం, స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ ఇంకా ఇతర అధికారులతో కలిసి హూవర్ డ్యామ్ ను సందర్శించారు. ఫెడరల్ గవర్నమెంట్ అధికారులు వారికి ప్రాజెక్టు వివరాలను స్వయంగా వివరించారు. తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడిన కాలంలో 1931-36 మధ్య నిర్మించిన ఈ ఆర్క్ గ్రావిటీ నిర్మాణం ఒక ఇంజనీరింగ్ అద్భుతమని, ఇక్కడ గల 17 జనరేటర్ల ద్వారా 2080 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, తద్వారా మూడు రాష్ట్రాల విద్యుత్ అవసరాలను తీరుస్తుందని అధికారులు వివరించారు. ఈ ప్రాంతంలోని మూడు ప్రధాన పట్టణాల్లో ఉన్న 80 లక్షల మంది ప్రజల మంచి నీటి అవసరాలతో పాటు సాగునీటి అవసరాలు కూడా హూవర్ డ్యామ్ తీరుస్తుందని వారు వివరించారు. 726 అడుగుల ఎత్తు, 1244 అడుగుల పొడవు ఉన్న ఈ డ్యామ్ వెనుక ఒక పెద్ద కృత్రిమ సరస్సు ఏర్పడిందని, పూర్తి నీటి నిల్వ సామర్థ్యం ఉన్నప్పుడు 185 కిలోమీటర్ల



పొడవున నీటితో విస్తరించి ఉంటుందని వివరించారు. ఏటా సుమారు 80 లక్షల మంది పర్యాటకులు దీన్ని సందర్శిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అక్కడ జరుగుతున్న జల విద్యుత్ ఉత్పాదకత, యంత్రాల సామర్థ్యం, నీటి లభ్యత, అడుగడుగునా ఏర్పాటు చేసిన రక్షణ చర్యలు, ఇంకా ఇతర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో గల జలవిద్యుత్తు ప్రాజెక్టుల సమాచారంతో బేరీజు వేస్తూ హూవర్ డ్యామ్ జలవిద్యుత్తు ఉత్పాదకతను స్ఫూర్తిగా తీసుకొని మన ప్రాజెక్టుల సామర్థ్యం పెంపుదలకు, రక్షణ మెరుగుదలకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర అధికారులను కోరారు. ఈ సందర్భంగా 1931 నుండి 35 మధ్య జరిగిన డ్యామ్ నిర్మాణ దృశ్యాలను, ఫోటోలను డ్యామ్ అధికారులు ప్రదర్శించారు.

**వర్చువల్ రియాలిటీ సాయంతో బొగ్గు ఉత్పత్తి ఒక అద్భుతం :-**

**- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

మైనెక్స్-2024 అంతర్జాతీయ ప్రదర్శనలో బుధవారం నాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర ప్రతినిధి బృందంతో కలిసి వివిధ ప్రఖ్యాత కంపెనీల స్టాల్స్ ను సందర్శించారు. శాండ్విక్ కంపెనీ స్టాల్ లో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంటిన్యూయస్ మైనర్ యంత్రాన్ని పరిశీలించారు. అనంతరం అదే స్టాల్ లో ఏర్పాటు చేసిన వర్చువల్ రియాలిటీ మైనింగ్ టెక్నాలజీని స్వయంగా పరిశీలించారు. ఈ వర్చువల్ రియాలిటీ ద్వారా గని లోపల పరిస్థితుల్ని కళ్ళకు కట్టినట్టు చూపిస్తున్నందు వల్ల యంత్రాలను నడిపే ఆపరేటర్లు దీంతో మెరుగైన శిక్షణ పొందేందుకు అవకాశం ఏర్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే ఈ వర్చువల్ రియాలిటీతో గని యొక్క పని ప్రదేశానికి యంత్రాన్ని పంపించి అక్కడి పరిస్థితులను వెలుపల నుండే అంచనా వేస్తూ బొగ్గును త్రవ్వొచ్చని, ఇది అత్యాధునిక మైనింగ్ పద్ధతిగా నిలుస్తుందని నిర్వాహకులు చెప్పారు. మంత్రి భట్టి విక్రమార్క మల్లు స్వయంగా వర్చువల్ రియాలిటీ సాంకేతికతను హెడ్ గేర్ ధరించి పరిశీలించారు. ఈ సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలు అద్భుతం అని, ఈ ఆధునిక సాంకేతికత వల్ల కార్మికులకు చిన్న ప్రమాదం జరగకుండా ఉత్పత్తిలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ తరహా సాంకేతికతను ప్రస్తుత గనుల్లో మరియు భవిష్యత్తు గనుల్లో ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని బృందంలో ఉన్న సింగరేణి సిఎండీ ఎన్.బలరాం ను కోరారు. ఈ ప్రదర్శనలో ఇంకా రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దుర్గబాయి మహిళా శిశు వికాస కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని దుర్గబాయి మహిళా శిశు వికాస కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణితో కలసి మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించినారు.మహిళా ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించి మహిళాల అభివృద్ధి కోసం ఆనాడు కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల హయాంలో ఏర్పాటు చేసిన మహిళా ప్రాంగణాలు గత పది సంవత్సరాలుగా పట్టించుకున్న నాథుడు లేడని అన్నారు. ఎంతో విశాలంగా తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కరీంనగర్ మహిళా ప్రాంగణన్ని త్వరలోనే అభివృద్ధి చేసి దీని ద్వారా మహిళాలు ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మహిళల స్వయం ఉపాధి పొందటం కోసం అనేక శిక్షణ కార్యక్రమాల నిర్వహించడానికి మహిళా అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ప్రణాళికలు రూపొందించం త్వరలోనే కరీంనగర్లో కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. చెట్లపొదలు గడ్డి,చెత్త చెదారంతో నిండిపోయిన మహిళా ప్రాంగణనికి నెల రోజుల్లో చెత్తను తొలగించి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు.అనంతరం మహిళా ప్రాంగణం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మహిళ ప్రాంగణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో లఘు నాటిక ప్రదర్శన, అవగాహన

**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో స్వచ్ఛత ఈ సేవ 24వ భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో" బయటి ఆహారం తినడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల" పై ఒక లఘు నాటికను ప్రదర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలో ఫుడ్ సైన్స్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు ఈ నాటికను ప్రదర్శించి తోటి విద్యార్థిని విద్యార్థులకు బయటి ఆహారం తినడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతీదీ కల్తీ అయిన ఈ రోజులలో మనం ఇంట్లో తయారు చేసినటువంటి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బైరం మహేష్, ఏ సి ఓ బి సంపత్ కుమార్,ఏవో బి శ్రవణ్ కుమార్, రామేశ్వరరావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐ ఎం ఏ అధ్యక్షుడిగా రేగొండ రాజేష్

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ రేగొండ రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శిగా డాక్టర్ కటకం జగదీశ్వర్, ట్రెజరర్ గా డాక్టర్ గంద్ర అన్వేష్ లు ఎన్నికయ్యారు. నాలుగవసారి ఐఎంఏ అధ్యక్షుడిగా రేగొండ రాజేష్ ఎన్నిక కావడం పట్ల ప్రజా ప్రతినిధులు, వైద్యులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రేగొండ రాజేష్ మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అలాగే తన ఎన్నికకు సహకరించిన వైద్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# చొప్పదండి అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**



చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. గురువారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అక్షయ గార్డెన్ లో 45 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం తిర్మలాపూర్ లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్,ఫ్యాక్స్ ఛైర్మెన్ రాజనర్సింగరావు,పిడుగు ప్రభాకర్ రెడ్డి, గోగురి మహిపాల్ రెడ్డి,చిలువేరి నారాయణ గౌడ్, మల్లిఖార్జున్ రెడ్డి, స్వామి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండలంలో మహిళల ఓట్లు అధికం

## - ఎన్నికల్లో మహిళా ఓట్లే కీలకం

**సూర్య చిగురు మామిడి..**



మండలంలో ఓటర్ సర్వే ప్రకారం పురుషుల ఓట్లు 16,533 ఉండగా, మహిళల ఓట్లు 17098 ఉన్నాయని సర్వేలు తేలిందని అధికారులు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకం కానున్న మహిళా ఓట్లు అత్యధికంగా ఉన్నాయని అధికార యంత్రాంగం వెల్లడించింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలో మహిళదే అగ్రస్థానం చిగురుమామిడి మండలంలో ఉన్న 17 గ్రామాల్లో పురుషుల కంటే మహిళలు అత్యధికంగా ఉన్నారని యంత్రాంగం వెల్లడించిన జాబితా ప్రకారం పురుషులు 16,533 ఓట్లు ఉండగా, మహిళలు 17098 ఓట్లు ఉండగా, గ్రామాల వారిగా ఓటర్లు వివరాలు బొమ్మనపల్లిలో పురుషులు 1620, మహిళలు1714, చిగురు మామిడిలో పురుషులు 1693, మహిళలు1894, జాగిరెడ్డిపల్లి లో పురుషులు 689, మహిళలు 646, గునుకుల పల్లెలో పురుషులు 280 మహిళలు 281, ఇందుర్తి గ్రామంలో పురుషులు 1585 మహిళలు 1589, కొండాపూర్ గ్రామంలో పురుషులు 974 మహిళలు 980, లంబాడి పల్లి లో పురుషులు 495 మహిళలు 518, ముదిమాణిక్యం గ్రామంలో పురుషులు 788 మహిళలు 855, చిన్న మొలకనూరు గ్రామంలో పురుషులు 1005 మహిళలు 1080, నవాబుపేట గ్రామంలో పురుషులు 1414 మహిళలు 1412, ఓలాపూర్ గ్రామంలో పురుషులు 520 మహిళల 542, పిచ్చి పల్లె గ్రామంలో పురుషులు 258 మహిళలు 269, రామంచ గ్రామంలో పురుషులు 820 మహిళలు 833, రేకొండ గ్రామంలో పురుషులు 1930 మైళ్ళలు 2015, సీతారాంపూర్ గ్రామంలో పురుషులు 489 మహిళలు 515, సుందరగిరి గ్రామంలో పురుషులు 1364 మహిళలు 1341, ఎల్లంపల్లి గ్రామంలో పురుషులు 609 మహిళలు 605, మొత్తం ఓట్లు 33,632 సెప్టెంబర్ 28న గ్రామపంచాయతీలో తుది జాబితా ప్రదర్శించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిసింది.

# చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన బీసీ సంక్షేమ సంఘం నేతలు

**సూర్య కరీంనగర్ టౌన్**



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నారాజు రాకేష్ చారి బీసీ సంక్షేమ సంఘ, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు..

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు

**సూర్య కరీంనగర్ టౌన్**



చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని గురువారం రోజున కరీంనగర్ బిజెపి శ్రేణులు పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడ లాడించిన వీరనారి ఐలవ ్మ అని కొనియాడారు . ఐలమ్మ నివాళులర్పించారు. నాటి తరం ఐలమ్మ త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయడానికి పాఠ్యపుస్తకాలలో చేర్చాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్, నాయకులు పొన్నాల రాము, ఈసం పెల్లి మహేష్, ,శ్రీనివాస్ ,కిరణ్, భరత్ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలి

**- పాత పెన్షన్ విధానం అమలు చేయాలి - టీఎన్జీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘ భవనంలో గురువారం టీఎన్జీవోల సంఘ కార్యవర్గ సమావేశంలో పలు అంశాలను చర్చించి సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. బుధవారం జిల్లా కేంద్రంలోని టిఎన్జివో సంఘ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చాలా కాలంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సరెండర్ లీవ్, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు, పిల్లల పెళ్లిలకని విత్ డ్రా చేసుకున్న జీపీఎఫ్ ఖాతాలోని డబ్బులు, ఇలా అనేక సమస్యలతో తమ డబ్బులు తమకు రాక నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యోగులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని, వారి సమస్య పరిష్కార నిమిత్తం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టే విధంగా ప్రభుత్వం అడుగులేయాలన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 79 విడుదల చేసిన క్రమంలో జిల్లా కలెక్టర్ యుద్ధ ప్రతిపాదికన కారుణ్య నియామకాలు చేపట్టి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. జూలై 1వ తేదీ నుంచి పీఆర్సీని అమలుచేసి మానిటరీ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఇప్పటికే ఉద్యోగులు రెండు పీఆర్సీలు నష్టపోయారన్నారు. స్వరాష్ట్రంలో న్యాయం జరిగేలా చూడాలని, ప్రభుత్వ ఉద్యోగుల భాగస్వామ్యంతో నగదు రహిత వైద్యం అందించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగులకు జీతభత్యాలను ఈ కుబేర్ ద్వారా కాకుండా పాత పద్ధతి ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా పంచాయతీలకు సంబంధించి సమస్యలను హెచ్డబ్ల్యులకు సంబంధించిన సమస్యలను అగ్రికల్చర్ ఆఫీసర్లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుత జిల్లాలోని అన్ని యూనిట్లు, డిపార్ట్మెంట్ ఫోరం సభ్యత్వ నమోదు కార్యక్రమం, సర్వసభ్య సమావేశాలు చేపట్టి ఎన్నికలు నిర్వహించి సంఘాన్ని బలోపేతం కృషి చేయాలని సూచించారు పై సమస్యలపై జిల్లా కార్యదర్శి సంగేమ్ లక్ష్మణ్ రావు తీర్మానాలు ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణరావు టిఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి మహిళా జేఏసీ చైర్మన్ ఇరుమళ్ళ శారద అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మీంధర్ సింగ్ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి నేరెళ్ల కిషన్ తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ కార్యదర్శి అంబటి నాగరాజు చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్ కార్యదర్శి లవ్ కుమార్ హుజురాబాద్ అధ్యక్షులు చింతల సందీప్ జమ్మికుంట అధ్యక్షులు ప్రభాకర్ జిల్లా నాయకులు రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి పవన్ కుమార్ ఎల్ సబిత ఎం సునీత శంకర్ యాదవ్ మనమీత్ సింగ్ మల్కా రాజేశ్వరరావు జలాలుద్దీన్ అక్బర్ శ్రీనివాస్ బైరి శ్రీనివాస్ నగేష్ గౌడ్ కరుణాకర్ భూమయ్య నారాయణ అజయ్ వెలిచాల శ్రీనివాసరావు కొండయ్య కమలాకర్ విజయలక్ష్మి హరిప్రియ సరిత రాధిక శైలజ సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత సహకారం తోనే మండలం లో అభివృద్ధి పనులు

**సూర్య,రాయికల్**



గత పది సంవత్సరాల్లో రాయికల్ మండల అభివృద్ధి జరిగిందంటే కెసిఆర్ ప్రభుత్వం ద్వారా, కవితక్క సంపూర్ణ సహకారంతోనే సాధ్యమైంద నీ బిఆర్ఎస్ నాయకులు అన్నారు.రాయికల్ పట్టణ కేంద్రంలో వారు మాట్లాడు తూ నిధులు సాధించడం కవితక్క వంతు అయితే,వాటికి శిలాఫలకలు వేయడం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వంతు అయింద నీ, తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి మద్దతుతో రాజ్యసభ సభ్యులుగా పార్లమెంట్ లో ప్రాతినిధ్యం వహిస్తున్నా దీవకొండ దామోదర్‌రావు ని గతంలో ఎమ్మెల్సీ,భారత జాగృతి అధ్యక్షురాలు కవిత రాయికల్ మండల అభివృద్ధి కొరకై,ఎంపి నిధులు కేటాయించాలని కోరగా,మైతాపూర్ గ్రామానికి 25 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది అని,అట్టి నిధుల ద్వారా ఇటీవల పలు అభివృద్ధి పనులు ప్రారంబోత్సవాలు జరిగిన సందర్భంగా రాయికల్ మండల టిఆర్ఎస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యులు దీవకొండ రామోదర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ విభాగం అధ్యక్షురాలు స్పందన, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ,మండల సమన్వయ కమిటీ సభ్యులు బర్కం మల్లేష్, కొల్లూరి వేణు,కంటే గంగారాం,మైతాపూర్ గ్రామశాఖ అధ్యకులు శివనీతి గంగారెడ్డి,అల్లీపూర్ మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు,మండల నాయకులు సోమన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా కృషి చేయాలి

**- సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి కొక్కుల రాజేష్**

**సూర్య వెల్లటూర్**



జాతీయ సాధన సర్వే పరీక్ష లక్ష్యంగా విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి కొక్కుల రాజేష్ సూచించారు. గురువారం వెలగటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెల్గటూరు, ఎండపల్లి, గొల్లపల్లి మండలాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని గణితం స్కూల్ అసిస్టెంట్లకు జరిగిన ప్రాథమికోన్నత స్థాయి గణితం ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితంలో ఆశించిన అభ్యసనా ఫలితాలను విద్యార్థులందరూ సాధించేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళిక, పాఠ్యప్రణాళిక, బోధనోపకరణాలు వంటి వాటిని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. నేషనల్ అచీవ్మెంట్ సర్వే (నాస్) పరీక్ష లక్ష్యంగా చేసుకుని విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని పేర్కొన్నారు. పరీక్ష ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నిక్షిప్తం చేయాలని తెలిపారు. జాతీయ ఉపకార వేతనాలు, ఇన్స్పైర్ అవార్డు కోసం నామినేషన్లు దాఖలు వంటి అంశాలపై దృష్టి సారించాలని మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చిప్ప నందయ్య, సబ్జెక్టు రిసోర్స్ పర్సన్ శనిగరపు రవీందర్, విజయ్ కుమార్, శ్రీనివాస్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వైద్య వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ అభియాన్ మహోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం లోని గుడేటీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఇటిక్యాల సెక్టర్ అంగన్ వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం సెప్టెంబర్ మాసంలో నిర్వహించే పోషణ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బింగి చిరంజీవి, సిడిపిఓ మమత,ఏపీఎం చక్రవర్తి శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి,పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం, పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత గురించి వివరిస్తూ,పోషకాహారం గురించి,చిరుధాన్యాలు, ఆకుకూరలు,పాలు,పండ్లు మిల్లెట్స్ గూర్చి వాటి యొక్క ప్రాముఖ్యత,పోషక విలువల గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామాల్ల లావణ్య వేణు,నాయకులు ఆదిరెడ్డి,ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి,హెల్త్ సూపర్వైజర్ ఉమా,మహిళా సంఘం సిసి గంగామణి,చైల్డ్ వెల్ఫేర్ ఆర్గనైజర్స్, సఖి కేంద్రం, కార్యదర్శి రాజేష్ కుమార్,ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, మహిళా సంఘాల వి వో లు,కారోబార్ కిషోర్, గర్భిణీ స్త్రీలు,పిల్లల తల్లులు,బాలికలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య పెగడపల్లి**

మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ దీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ మహేందర్, కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు, పి జి ఎస్ సిబ్బంది, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### బతికపల్లిలో....

గ్రామంలో తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. సందర్భంగా గ్రామంలోని పలువురు నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, తాటిపర్తి మాధవరెడ్డి , కమటం మల్లయ్య, లక్ష్మణ్ గౌడ్ మల్లేశం గౌడ్ శ్రీనివాస్ గౌడ్ ,రవి గౌడ్ రజక సంఘం నాయకులు పోచంపల్లి రవి, పోచంపల్లి శ్రీనివాస్ పోచంపల్లి రాకేష్, మహేష్, బండి శ్రీనివాస్, కొండపర్తి రమేష్, సోమనపల్లి రాజేశం, మంద సతీష్, నర్సింగం, రాజేందర్ , నాంపల్లి ,శ్రీకాంత్, రాజయ్య ఎలగందుల మల్లవ్వ, మరికంటి గంగవ్వ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వారసత్వ వీఆర్ఏలను ఆదుకోవాలనీ తహసిల్దార్ కు వినతి

**సూర్య, రాయికల్**



గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య (వారసత్వ) నియామకాల కోసం జి.ఓ. ఎం. ఎస్. నెం. 81 %ు% 85 ప్రకారం 3797 మంది 61 సంఎలు పైబడిన వారసులను ప్రభుత్వ ఆదుకోవాలని కోరుతూ తహసిల్దార్ కు ఆ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గత 10 నుండి 12 సంవత్సరాలుగా 61 సం? దాటిన విఆర్ఎ వారసులను ఉన్నత విద్యార్హతలు కలిగి,ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి మా వంతు ఎంతో కృషి చేస్తున్నామని,జిఓ వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 61 సంఎ పైబడిన విఆర్ఎలు 265 మంది మరణించారు. అలాగే 25 మంది వారసులుకూడా మరణించారని వారు అన్నారు. గత 14 నెలలుగా 20555 మంది విఆర్ఎ లు చేయవలసిన విధులను 3797 మంది మాత్రమే నిర్వహిస్తున్నాము అని,3797 మంది 61 సంఎ పైబడిన విఆర్ వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వనందువలన మా యొక్క కుటుంబాల ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారిందనీ వాపోయారు. మానసికంగా కూడా ఎంతో కుంగిపోతున్నార నీ,మా యందు మానవీయ కోణంలో దయతలచి మా 3797 మంది 61 సం?ల పైబడిన విఆర్ఎల వారసులకు జి.ఓ. నెం. 81. 85 ప్రకారం నియామక ఉత్తర్వులు ఇప్పించి,మా కుటుంబాలను ఆదుకోవలసినదిగా మనవి చేస్తున్నాము అని తహసిల్దార్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి**



మండల కేంద్రంలో గురువారం రోజు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత,మహిళలందరికీ ఆదర్శ మూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి, గ్రామ శాఖ ప్రెసిడెంట్ పూద్రా సురేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు దాసరి శంకర్, రజక సంఘం ప్రెసిడెంట్ చెలిమెల నర్సయ్య,వైస్ ప్రెసిడెంట్ వేము లవాడ నారాయణ,ప్రధాన కార్యదర్శి వేములవాడ గంగారాజం, కోశాదికారి రాయచ్చు భీమయ్య,కార్యవర్గ సభ్యులు కడతల వెంకటేష్, వేములవాడ శేఖర్,వేములవాడ రాజేష్,లింగంపల్లి గంగాధర్,బండ రాజేష్, వేములవాడ శంకర్, మధుకర్, సాయికుమార్, గంగాధర్, రాజశేఖర్, మ్యకల రాజు,శేఖర్ ,నవీన్,మతిన్, రాజేందర్, రామస్వామి,రాజు లు పాల్గొన్నారు.

## గురుకుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్

**- టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య**

**సూర్య వెల్లటూర్**



గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, గురుకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 28న హైదరాబాదులో చేపట్టే మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య పిలుపునిచ్చారు గురువారం మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం తెలిపి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక మరియు అశాస్త్రీయమైన కాల నిర్ణయ పట్టిక మార్పు ట్యూటర్స్ లో నియామకం కేర్ టేకర్ల నియామకం ఆరోగ్య కార్డులు 010 హెడ్ ద్వారా వేతనాలు తదితర సమస్యల తో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న చలో హైదరాబాద్ మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు ఈ ధర్నాకు మీరందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిత లెక్చరర్లు, పిజిటీలు, టీజీటీలు, రహీం, చంద్రమౌళి, రవీందర్, లక్ష్మి, రఘుపతి, రమ్య, దివ్య, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర అభివృద్ధే కొండ లక్ష్మణ్ బాపూజీ కల

**- తెలంగాణ కోసం మంత్రి పదవిని వదులుకున్నయోధుడు - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య పెగడపల్లి**

తెలంగాణ స్వరాష్ట్ర అభివృద్దే ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కలయని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. పెగడపల్లి మండలంలోని సుద్దపల్లి గ్రామంలో గురువారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల తో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విప్, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ సేవలు నిరుపానమైనవి, స్వరాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని ఆయన ఎంతో ఆకాంక్షించారన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ ,



పద్మశాలి పితామహ విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలిన మహోన్నతమైన వ్యక్తి అని,తెలంగాణ త్యాగశీలుల్లో మొదటి వ్యక్తిగా ఎప్పుడు నిలిచి ఉంటారని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపడమే బాపూజీకి మనం అందించే నిజమైన నివాళి అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మొదటి సారిగా ప్రభుత్వ పరంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని,ధర్మపురి నియోజక వర్గ పద్మశాలి సోదరులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. లక్ష్మణ్ బాపూజీ విగ్రహ దాత పద్మశాలి జిల్లా సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీం దర్, ఎంపీడీవో ఏ శ్రీనివాసరెడ్డి, నాయకులు సింగ స్వామి, విజయలక్ష్మి, నేరెళ్ల గంగాధర్, పద్మశాలి సంఘ సభ్యులు గాజుల గంగా మల్లేశం భోగ గంగాధర్, గంట్యాల లింగయ్య, గుర్రం విద్యాసాగర్,కొప్పుల మల్ల య్య గంట్యాల రాజేశం , వెంక టేష్ గుర్రం తిరుపతి, రత్నాకర్, శంకరయ్య, సాయి పాల్గొన్నారు.

# కరీంనగర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ లో గల టూ టౌన్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. స్టేషన్ నందు పని చేస్తున్న సిబ్బందిని నామినల్ రోల్



ఆధారంగా ప్రతీ ఒక్కరిని పిలిచి, ఎవరెవరికి ఏయే విధులు కేటీయించబడ్డాయని వారు నిర్వహిస్తున్న విధులగురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో ఫలితాన్నిచ్చే విధంగా సందర్శనలు ఉండాలన్నారు. స్థానికంగా ఉండే శాంతి భద్రతల సమస్యలు, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో అధికారుల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. 100 డయల్ కాల్స్ కి



త్వరితగతిన స్పందించాలన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం రవాణా, మద్యం బెల్టు షాపుల నిర్వహణ వంటి అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపి, పట్టుబడిన వారిపై తగిన కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ డివిజన్ ఏసీపీ గోపతి నరేందర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఇన్స్పెక్టర్ పిట్టల విజయ్ కుమార్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి చేసిన సేవలు మరువలేనివి

**సూర్య -కోరుట్ల**

సీతారాం ఏచూరి ప్రజలకు చేసిన సేవలు మరువలేని వణి పలువురు వక్తలు అన్నారు. మంగళవారం వామపక్ష ఉద్యమ నేత రాజ్యసభ సభ్యులు సిపిఎం జాతీయ నేత కామ్రేడ్ సీతారాం ఏచూరి స్మరణ సభ పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్లో సిపిఐ, సీపీఐఎం ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ దేశంలో మతోన్మాద శక్తులు నిరోధించడం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. వీరి నాయకత్వంలో కేరళలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడింది త్రిపుర పశ్చిమ బెంగాల్లో ఓడిపోయిన అనుభవాలతోటి ముందుకు సాగిందని ఈ దేశంలో నేపాల్ దేశం శ్రీలంక వెనిజులా వియత్నం క్యూబా ఈ దేశాలలో కమ్యూనిస్టు శక్తులు ప్రజల మధ్య ఉండి పోరాటం చేస్తూ వారి జీవిత ఆశయంగా శ్రమిస్తున్నారని అన్నారు. ఎర్రజెండాలు ఏకం కావాలని కలలుగన్న మహా మేధావి ప్రజల మధ్య లేకపోవడం బాధాకరమైన విషయం, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ప్రజలంతా ఆలోచించి ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో సభాధ్యక్షులు రాస భూమయ్య ,ముఖ్య అతిథులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు ,తులా రాజేందర్, కొంతం రాజాం, ప్రభాకర్ గ్రంథాలయం కమిటీ నేతలు చెన్న విశ్వనాథం ,ప్రజా సంఘాల నాయకుడు పేట భాస్కర్, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు, నేతలు ఎండి ముఖం, ఎండి మౌలానా ,కొక్కుల శాంత, రాధక్క ,అందే వంశీకృష్ణ, సిపిఎం నాయకులు తిరుపతి నాయక్ ,కొంచెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ భాగస్వామ్యంతోని పాఠశాలల బలోపేతం

**- సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి కొక్కుల రాజేష్**

**సూర్య వెల్గటూర్**



సమాజం, దాతల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి కొక్కుల రాజేష్ అభిప్రాయపడ్డారు. జగదేవ్ పేట పరిధిలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తున్న స్థానిక యువకుడు బచ్చల రాజేష్ దాతృత్వంతో గురువారం క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అందుతున్న పథకాలను గురించి వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, వారానికి మూడు కోడిగుడ్లతో మధ్యాహ్న భోజనం, యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, రాగి జావ, మారుతున్న విద్యా పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు సుశిక్షితులైన ఉపాధ్యాయులతో సృజనాత్మకతతో కూడిన విద్యాబోధన అందుతుందని పేర్కొన్నారు. దాతలు సహకరించడంతోపాటు, సమాజం భాగస్వామ్యమైతే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలపడతాయని తద్వారా విద్యార్థుల సంఖ్య పెరిగితే, ఉపాధ్యాయుల సంఖ్య, వసతులు సౌకర్యాల కల్పన, ఉద్యోగ అవకాశాల కల్పన పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు బచ్చల రాజేష్ సేవలను కొనియాడారు. నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం జరిగిన తొలి కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు దాతల సేవలను స్ఫూర్తిగా తీసుకొని సేవాభావాన్ని పెంపొందించుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని అభిలాషించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హఫీజా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మ్యాక శ్రీనివాస్, ఉపాధ్యాయుడు మామిడిపల్లి రవి, సిఆర్పి వైద్య వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బచ్చల స్వామి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ క్యాతం సుధాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ

**సూర్య కోరుట్ల రూరల్**



గీతా కార్మికులకు తాడిచెట్టు పైనుంచి పడితే రక్షణ కాటమయ్య రక్షణ కిట్టు పంపిణీ పంపిణీ చేసి శిక్షణ నిర్వహించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న జిల్లా అధ్యక్షుడు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య మోకులు తాళ్లు ఎక్కే గీతా కార్మికులకు రక్షణగా నిలుస్తాయని అన్నారు, మంగళవారం కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో గ్రామంలో జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో నిర్వహించిన కాటమయ్య సేఫ్టీ మోకులపై అవగాహన సదస్సు జరిగింది, ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్ల చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులు ప్రతి ఒక్కరూ ఈ సేఫ్టీ మొక్కులను వాడి ప్రమాదాలను నివారించాలని కోరారు అనంతరం గీతా కార్మికులకు సేఫ్టీమోకుల వాడకంపై శిక్షణ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్, ఆప్కారి హెడ్ కానిస్టేబుల్ వహీద్, ఐలాపూర్ గీత కార్మికుల సంఘం అధ్యక్షులు కోటగిరి జలంధర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్తుమ్మల్ల శేఖర్, కోశాధికారి,దొమ్మట రామా గౌడ్, కాటమయ్య రక్షణ రక్షణ కవచం ట్రైనర్స్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, మూల మల్లేష్ గౌడ్, గీతా కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



మాజీ ఎంపీపీ, తో పాటు ఇటీవల ఇటీవల పలు కారణాల తో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యుల ను పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు తాటికొండ విష్ణు భార్య మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మండలంలోని ఐలాపూర్ లోవిష్ణు స్వగృహం లో మాజీ ఎంపీపీ విష్ణుతో పాటు ఇతర కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. గ్రామానికి చెందిన పైడిపల్లి దయాకర్ రావుకోరుట్ల లో ఇటీవల మరణించగా దయాకర్ రావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మండలంలోని సంగెంగ్రామానికి చెందిన కిసాన్ కాంగ్రెస్ నాయకులు పోతుగంటి శంకర్ గౌడ్ తల్లి సోదరుడు ఇటీవల మరణించక శంకర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మాజీ ఎంపిటిసి పోతుగంటి వెంక గౌడ్, ముంజ రాజా గౌడ్, ఎన్నమనేని రామచంద్రరావు, మహేష్ రెడ్డి, తాటికొండ మోహన్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యువ టూరిజం క్లబ్ లతో సాంస్కృతిక పర్యాటక స్ఫూర్తి

**- ప్రిన్సిపాల్ ఆచార్య కె. రామకృష్ణ**

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులు పొలాస ధర్మపురి జగిత్యాల కోటలను గురువారం సందర్శించారు. 1000 సంవత్సరాల కిందటే పొలవాస రాజ్యం పేరుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని జగత్ ప్రసిద్ధులైన సమ్మక్క సారక్కలు పొలవాస రాజ్య పాలకుడైన మేడరాజు కూతుర్లు అలాగే కొలవాస పాలకుడు జగదేవుని పేరిట ఏర్పడ్డ గ్రామమే జగదాలయం నేటి జగిత్యాల జిల్లా. పొలాస క్షేత్రంలో శిలాశాసనాన్ని కోనేరు కనుమరుగవుతున్న శిల్ప సంపదను చారిత్రక నేపథ్యాన్ని శిల్ప నైపుణ్యాన్ని విద్యార్థినులు అడిగి తెలుసుకున్నారు. ప్రసిద్ధ చారిత్రక సాంస్కృతిక కేంద్రమైన ధర్మపురి లక్ష్మీనరసింహ క్షేత్రాన్ని సందర్శించి సత్యవతి దేవి ఆలయం ఇసుక స్తంభం పాత కొత్త నరసింహాలయాలు శివాలయం బ్రహ్మ, యముడు, కుబేరుడు వంటి ఆలయాలు రామాలయం గోదావరి నది కోనేరు వంటి సుప్రసిద్ధ చారిత్రక శిల్పకళా నైపుణ్య కళ ను స్థానికులతో సంప్రదించి విద్యార్థినులు మన సంస్కృతి మన చరిత్రను అవగాహన చేసుకున్నారు. జగిత్యాల కోటలోని ఫిరంగులను కోట గోడ నిర్మాణాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలవకుంట రామకృష్ణ , కోఆర్డినేటర్ డాక్టర్ జమున , జి చంద్రయ్య ,రశ్మిత ,సునీత డాక్టర్ ప్రమోద్ , ఇర్ఫాన్ ,యాస్మిన్, రహీం తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంతో పాటు సుద్దాల, కనగర్తి గ్రామాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం భూపోరాటాలు కొనసాగించిన వీర వనిత చాకలి (చిట్యాల) ఐలమ్మ అని అన్నారు. నిజాంనిరంకుశ పాలనకు రజాకర్ల వ్యవస్థలో భూస్వాములు పెత్తందారులు పటేళ్లు పట్వారి సామాన్య ప్రజలను బానిసలుగా చేసి వెట్టి చాకిరి చేపిస్తూ తీవ్ర అణిచివేత గురి చేస్తున్నటువంటి సమయంలో అస్తిత్వం కోసం ఆత్మగౌరవం కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ దొరలపై తిరుగుబాటు చేసిన



పోరాట వీరురాలు చాకలి ఐలమ్మ అని, ఆదర్శంగా తీసుకొని ఆనాటి ఆంధ్ర మహాసభ లో ఉన్న కమ్యూనిస్టులు అనేకమంది ప్రజలను చైతన్యం చేసి భూ పోరాటాలకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఈ పోరాటాల ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి భూస్వాముల గడీలను బద్దలు కొట్టి నిజాంనిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటానికి సిద్ధమయ్యారన్నారు. అలాంటి మహనీయుల పోరాటాలను వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు అందిస్తూ వాళ్ళ మార్గాలను ఆశయాలను కొనసాగిస్తూ భవిష్యత్తులో ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరమముందని ఉన్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు అలవాల శంకరయ్య ఉపాధ్యక్షులు అలవాలకిషన్ ,పంచాయతీ కార్యదర్శి రంగు అభిలాష్ గౌడ్,సిపిఎం జిల్లా నాయకులు ఎర్రవెల్లి నాగరాజు, ఎల్లారెడ్డి, మాసం సురేష్,మాజీ సర్పంచ్ లు ఉప్పుల దేవ లక్ష్మి శంకర్ , కచ్చకాల బాలరాజు ,అనుపాటి బాపూరెడ్డి,భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ ,బడే స్వామిదాస్, బడే అంజి,నీరటి సంజీవ్ గారు దొబ్బల సంజీవ్ మాసం సుమన్ , సుంకరి లక్ష్మణ్ , ఉప్పుల ఆంజనేయులు , బొడ్డు రమేష్, సాసల రాజు , నీరటి రవి , కాదాసు సుధాకర్, పాల్గొన్నారు.

## అధిక వర్షాలతో వరి పంటలకు తెగుళ్లు.

**- కాల్వ శ్రీరాంపూర్ ఏవో నాగార్జున.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అధిక వర్షాలతో వరి పంటలకు ఎండు తెగులు వ్యాప్తి చెందుతుందని రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని కాల్వ శ్రీరాంపూర్ మండల వ్యవసాయ అధికారి (ఏవో)నాగార్జున తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి,కిష్టంపేట గ్రామాల్లోని ముద్దసాని రాజయ్య, ముద్దసాని అశోక్ లతో పాటు పలువురి రైతుల వరి పంటలను రైతులతో కలిసి గురువారం మండల వ్యవసాయ అధికారి నాగార్జున పరిశీలించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలని వారు కోరారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లావ్యాప్తంగా వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురు వారం ఘనంగా నిర్వహిం చారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ వీరవనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

వీరనారి,తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాల్లో తన ఉద్యమస్ఫూర్తిని చాటిన చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు.జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి,జెడ్పి మాజీ చైర్మన్ అరుణ రాఘవరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,సెస్ చైర్మన్ రామారావు,రజక సంఘం పట్టణ అధ్యక్షుడు దండు శ్రీనివాస్,మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజ శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడూరు ప్రవీణ్,బోల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమ విధి విధానాల పై సమీక్ష

**సూర్య సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 02 నుంచి 31 వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమ విధి విధానాల పై గురువారం ఆర్జీ-3 జిఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభ్రపరచవలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించి పడవేయడం, సరియైన పద్ధతులలో రికార్డులను భద్రపరచడం, తదితర అంశాలపై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమంలో సెప్టెంబర్ 16 నుంచి 30 సెప్టెంబర్ తేదీ వరకు అవసరమైన క్లీనింగ్ చేసి బద్రపర్చవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, 02 అక్టోబర్ నుండి 31 అక్టోబర్ తేదీ వరకు గుర్తించబడిన టార్గెట్ లను పూర్తి చేయడం, క్లీనింగ్ ముందు మరియు తరువాత పోటోలను తీయడం వాటి రికార్డ్స్ భద్రపరచాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలు సలహాలు,సూచనలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.వెంకటరమణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ విభాగాధిపతి రాజేంద్ర ప్రసాద్, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అటవి విభాగాధిపతి బి.కళ్యాణ్, ఐటీ అధికారిని ఆర్. రాజేశ్వరి తో పాటు ఇతర విభాగాల అధిపతులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డలకు ఆదర్శ ప్రాయురాలు చిట్యాల ఐలమ్మ

**- మాజీ మంత్రి కేటీఆర్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




తెలంగాణలోని ఆడబిడ్డలకు,మహిళలకు ఆదర్శ ప్రాయురాలు చిట్యాల ఐలమ్మ అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటి రామారావు అన్నారు.తెలంగాణ నారీమణి చాకలి ఐలమ్మ 129వ వర్ధంతి వేడుకలు సిరిసిల్లలో ఘనంగా జరగగా మాజీ మంత్రి కేటీఆర్ జిల్లా రజక సంఘం సభ్యులతో కలిసి ఆకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అప్పటి తెలంగాణ ఉద్యమంలో సుధీర్ఘంగా పోరాటం చేసిన ఐలమ్మ తెలంగాణ వచ్చాక మనం గుర్తు చేసుకుంటున్నామని అన్నారు.ఐలమ్మ చూపిన స్ఫూర్తి తెలంగాణ పాఠ్య పుస్తకాలలో చేర్చిన ఘనత కెసిఆర్ దే అని అన్నారు.ఐలమ్మ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనిస్తామని ఆమె ఆశయ సాధన కోసం తామంతా అకుంటిత దీక్షతో పనిచేస్తామని కేటీ రామారావు స్పష్టత చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి,మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి,కేడిసిసి బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్రావు,అక్కరాజు శ్రీనివాస్,దండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



తెలంగాణ పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్ర పటానికి అదనపు ఎస్పీ చంద్రయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదనపు ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. బానిసత్వాన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని అందించిన వీరనారి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు మధుకర్, రమేష్ ,కార్యాలయ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 28న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత పిలుపునిచ్చారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కక్షిదారులు తాము రాజీ కుదుర్చుకున్న అన్ని రకాల సివిల్ క్రిమినల్ కేసులను జాతీయా లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అన్నారు. గృహహింస, ప్రీ-లిటిగేకేషన్ కేసుల్లో ఇరువర్గాల వారు న్యాయవాదుల ద్వారా కోర్టుకు రాజి కుదుర్చుకున్నట్లు వెల్లడిస్తే కేసులు కొట్టి వేస్తారని ఆమె తెలిపారు. లోక్ అదాలత్ లో రాజీ కుదుర్చుకున్న కేసులపై పైకోర్టులకు అప్పీలకు వెళ్లే అవకాశం లేదు కాబట్టి కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైశ్వాల్ లోక్ అదాలకు సభ్యులు పాల్గొన్నారు.



## బతుకమ్మ, దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**

రానున్న బతుకమ్మ, దేవీ నవరాత్రి ఉత్సవాలు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం లో వైభవంగా నిర్వహించాలని, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. బతుకమ్మ, దేవీ నవరాత్రుల సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై ఆలయంలోని గెస్ట్ హౌస్ లో గురువారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అధికారులు పక్కా ప్రణాళికతో వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఈవో వినోద్ రెడ్డిని ఆదేశించారు. ఇక్కడ ఈ ఈ రాజేష్, డిఈ రఘునందన్, స్థానాచారి అప్పల బీమా శంకర్, ఆలయ పండితులు, నెమలికొండ ఉమేష్, చంద్రగిరి శరత్ పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలి.

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**



ఐలమ్మ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.కోనరావుపేట మండల కేంద్రంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై,చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ...భూమి కోసం, భుక్తి కొరకు, వెట్టిచాకిరి విముక్తి కొరకు సాగిన పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఐలమ్మ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు జింక వెంకటి, తహశీల్దార్ విజయప్రకాశ్ రావు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరిగంగాధర్,కార్యదర్శులు తాళ్లపల్లి ప్రభాకర్,గొట్టే రుక్మిణి,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,మాజీ ఎంపిటిసి చారి,నాయకులు రాస రవీందర్ రెడ్డి,మధుకర్ రెడ్డి, రజకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సీపీఐ పోరాటాలు

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో గురువారం సిపిఎం పట్టణ శాఖ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలలో వేములవాడ పట్టణ సిపిఎం కార్య దర్శిగా ముక్తి కాంత అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభ సందర్భంగా సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి ఘనంగా మహాసభ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ప్రజ లు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నా రని, రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుందని, ముఖ్యంగా దక్షిణ కాశీగా పేరందిన వేములవాడ రాజరాజేశ్వరి దేవ స్థానం ప్రధాన రహదారులు గా ఇరుకుగా ఉండడం వలన భక్తులకు రాకపోగ లరు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అనేక దఫాలుగా రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపడతామని, దానికి అవసరమైన అన్ని నిధులు కేటాయిస్తామని తెలిపారు. గతంలో ఉన్న టిఆర్ ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలతో మభ్యపెడుతూ రావడం జరుగుతుం ది కానీ రోడ్డు వెడల్పు కార్యక్రమాలు మాత్రం యుద్ధ ప్రాతిపంగా తీసుకోవడం లేదన్నారు. వెంట నే రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించాలని సిపి ఎం డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా మానే రుపై నిర్మిస్తున్న బ్రిడ్జి మూడు సంవత్సరా లైనా పూర్తవుతలేదని, మధ్యలోనే పనులు నిలిపివేయ డం వలన ఒక్క సైడు బ్రిడ్జి మీద ప్రజలు రాకపో కలు నిర్వహించడం వలన ప్రమాదాలు ఏర్పడతా యని, ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తుతుందని, దీనికి సంబంధించిన నిధులు కేటాయించి మధ్యలో ఆగిన బ్రిడ్జిని పూర్తి చేసి రవాణా సౌకర్యం కల్పిం చాలని అన్నారు. వేములవాడ పట్టణానికి ఎంతో మంది నిరుపేదలు ఇల్లు లేక ఇప్పటికే అనేక దఫాలుగా ప్రభుత్వానికి అధికారు లకు ఇండ్ల కోసం దరఖాస్తులు పెట్టుకోవడం జరిగింది కానీ గత పది సంవత్సరాల నుండి ఒకరికి కూడా ఇల్లు ఇచ్చిన పాపాన ప్రభుత్వం పోలేదన్నారు. వేముల వాడలో తేట్టే కుంట వద్ద నిర్మాణాన్ని తలపెట్టిన డబల్ బెడ్లు స్లాపల వరకు పోసి వదిలి వెయ్యడం జరిగిందని, అవి పూర్తి చేయకపోవడం వలన సుమారు వంద వరకు నిర్మాణంలో ఉన్నటువంటి డబల్ బెడ్ రూమ్ శిథిల వ్యవస్థకు చేరుకున్నాయన్నారు. వాటిని వెంటనే పూర్తి చేసి నిరుపేదలకు అందించాలని కోరారు.దేవస్థానం ఆధీనంలో ఉన్న భక్తులకు ఇచ్చే గదులు పరిశుభ్రత లేక సరియైన వసతులు లేక చెత్తాచెదారులతో గదులు అద్దెకు తీసుకొని ఉండే భక్తులు ఉండడానికి తీవ్రఇబ్బందులు గుర వుతున్నారని, ఇలాంటి సమస్యలు అనేకం పట ణంలో ఉన్నాయన్నారు. ఈ సమస్యలు ప్రభుత్వం పట్టించుకోని వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగుమంటి ఎల్లా రెడ్డి, మల్లారం ప్రశాం త్, గుర్రం అశోక్, చిలుక బాబు, పరుశరాము లు, నాగేష్, సిరిమల్ల సత్యం పాల్గొన్నారు.

## నర్మాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**-నివాళులు అర్పించిన రజక సంఘం నాయకులు**

**సూర్య గంభీరావుపేట**



తెలంగాణ పోరాట యోధురాలు, వీర వనిత చిట్యాల(చాకలి) ఐలమ్మ 129వ జయంతి వేడుకలు గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఓరగంటి శ్రీనివాస్ ఓరగంటి నర్సింలు అల్వల రాజు ఓరగంటి రాజు శంకరయ్య నర్సింలు శ్రీనివాస్ మైసయ్య మురళి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండల్ పరిషత్‌లో చాకలి ఐలమ్మ జయంతి

**సూర్య బోయినపల్లి**



వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బోయినపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీ డీవో బీమా జయశీల ఆధ్వ ర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో సూపరిడెంట్ జి రవిందర్, ఏపిఓ సబిత, జి సురేష్ కుమార్, జి శ్రీనివాస్, జి వంశీకృష్ణ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బాటిల్ తో నిరసన తెలిపిన పాత రేషన్ డీలర్లు

**సూర్య సిరిసిల్ల టౌన్**



తమ రేషన్ షాపులు తమకే కేటాయిం చాలని తాత్కాలిక రేషన్ డీలర్లు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన సంఘ టన సిరిసిల్లలో చోటుచేసుకుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల ప్రభుత్వం భర్తీ చేసిన 58 రేషన్ షాపుల ను తమకే కేటాయించాలని గతంలో రేషన్ డీలర్లుగా పని చేసిన 30 మంది జిల్లా కేంద్రంలోని సాయి నగర్ వాటర్ ట్యాంక్ ఎక్కి పెట్రోల్ బాటీ ల్లతో నిరసన తెలిపారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితుల ను బుజ్జగించే ప్రయత్నం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కలెక్టర్ వెంటనే రావాలని,పోలీసులు పైకి రావడానికి ప్రయత్నిస్తే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని బాధితులు హెచ్చరించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అక్రమంగా నియమించిన రేషన్ డీలర్ షాపులను భర్తీని వెంటనే రద్దు చేసి,తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే తాము కూడా డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.రేషన్ డీలర్ నియామకలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని పాతవారికి రేషన్ దుకాణంలను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఏఎస్పి చంద్రయ్య,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడినప్పటికీ వారు క్రిందికి దిగడానికి నిరాకరించారు.చివరికి రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిమల్ల హనుమాన్లు బాధితులతో మాట్లాడి న్యాయపరంగా పోరాడి రేషన్ దుకాణాలు వచ్చేలా చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితులు వాటర్ ట్యాంక్ దిగివచ్చారు.

## నోటి సమస్యలను నిర్లక్ష్యం చేయరాదు

**సూర్య మల్యాల**



నోటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తే జబ్బులు వస్తాయని ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్ సి. హెచ్. సృజన అన్నారు. మండలంలోని మ్యాడంపల్లి గ్రామంలో గురు వారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సృజన డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా డెంటల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా 100కు పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి డాక్టర్ సృజన పరీక్షలు నిర్వహించారు.దంత సమస్యల గురించి ప్రముఖ డాక్టర్ సృజన వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దంతాలను ఉదయం, రాత్రి బ్రష్ చేసుకోవాలని సూచించారు. నోటిని శుభ్రంగా ఉంచుకోవాలి,దంత సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసు కోవాలన్నారు.చిగురులో రక్తం కారుట వంటి సమస్యలను ఆలస్యం చేయవ ద్దని అలాంటి సమస్యలు గుండెకు హాని చేస్తాయని వివరించారు.ఎలాంటి దంత సమస్యలు ఉన్న వెంటనే డాక్టరును సంప్రదించాలని సృజన చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**సూర్య కోరుట్ల**



పట్టణంలోని లయన్స్ ఇంటర్నేషనల్ 320G ఆధ్వర్యంలో గురువారం సినారే కళాభవన్‌లో 40 మంది నిరుపేద కుటు ంబాలకు రూ.1,20,000 వేల విలువ గల నిత్యవసర సరుకులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, లయన్ మోరబద్రిశం, వాలేటి శ్రీనివాసరావు, రీజియన్ చైర్మన్ పోతని ప్రవీణ్ కుమార్, జోనల్ చైర్మన్ ఆడేపు కమల, అల్లాడి ప్రవీణ్, ఆడెపు మధు, చాప కిషోర్, చాప వందన, కుందారపు మహేందర్, నరేంద్ర, పొలాస గీత, రవి, వనపర్తి చంద్రం, కొండ బత్తిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ లావణ్యకు పితృ వియోగం

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని ఉండేడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుధాగోని శ్రీనివాస్ లావణ్య ,తండ్రి సుదాగోని రాజయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడు గురువారం ఉదయం మృతి చెందారు. సాయంత్రం ఆయన నివాసం నుండి పాత గ్రామానికి 1.5 కిలోమీటర్ల మేర సాగిన అంతిమయాత్ర డప్పు వాయిద్యాలతో కొనసాగింది ,కడసారి వీడ్కోలు పలికేందుకు మిత్రులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు వారసత్వ ఉద్యోగాలుకల్పించాలి తాసిల్దార్‌కి వినతి పత్రం

**సూర్య ఎండపల్లి**



60సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారస త్వ ప్రభుత్వం ఉద్యోగం అవకాశాలు కల్పిం చాలని కోరుతూ ఎండపల్లి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రవికాంత్‌కు వీఆర్ఏలు వినతిపత్రం అందజేశారు.

## ప్లాస్టిక్ దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా దుకాణాలలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు గురు వారం మున్సిపల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణా లలో వినియోగిస్తున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని రూపాయలు 6000 జరిమాతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని దుకాణదారులందరూ, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతోపాటు వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్ మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కార్మికుల ఆరోగ్య రక్షణ పట్ల జాగ్రత్త అవసరం

**- మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక**

**సూర్య, హుజురాబాద్**



పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్య పరి రక్షణ పట్ల జాగ్రత్త అవసరం అని మున్సి పల్ చైర్ పర్సన్ రాధిక అన్నారు. గురువా రం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్యా ఆరో గ్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య, నీటి సరఫరా కార్మికులకు, కార్యాలయ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, డాక్టర్ జరీనా, డాక్టర్ స్నిగ్ధ, ఏఎన్ఎం విజయలక్ష్మీ, కృష్ణ కుమారి, మెడికల్ హెల్త్ అసిస్టెంట్ సత్యం, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, మెప్మా ఆర్పీలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పత్తి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికా రి మౌనిక వరి, పత్తి పంటలను సంద ర్శించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థి తుల్లో వ్యాపిస్తున్న చీడ పీడలు సమస్య పై యాజమాన్యం రైతులకు వివరిం చారు.ప్రస్తుత వాతావరణ పరిస్థతుల్లో వరిలో బాక్టీరియా ఆకు ఎండు తెగు లు సోకే అవకాశం ఉంది,వీటి లక్షణాలు కనిపించినట్లు అయితే నివారణకు ప్లాంటోమైసిన్ 0.2 గ్రామ్స్ లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి అని పత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఉంది, వీటిని గమనించినట్లయితే నివారణకు ఫిప్రోనిల్ 2ఎం ఎల్ /లీటరు ఇమిడాక్లోప్రిడ్ 0.3 ఎం ఎల్/లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సామాల్ల వేణు,కాటిపల్లి గంగారెడ్డి,ఆదిరెడ్డి,కొల్లూరు వేణు, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,రొట్టె శ్రీధర్,మరిపల్లి శ్రీనివాస్ గౌడ్,కోడిపెల్లి స్వామి రెడ్డి, కుంట గంగారెడ్డి,వేల్పుల లక్ష్మణ్,ముత్తన్న,లక్ష్మయ్య, కొక్కు శేఖర్,కనపర్తి శ్రీనివాస్,రజక సంఘం అధ్యక్షులు మాదాసు గంగరాజు,ఓరగంటి రాజేష్, యఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రా మానికి చెందిన సతీష్ (36) గత వారం రోజులుగా జ్వరం వచ్చి కరీం నగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయం తెలు సుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, వీణవంక మండల సర్పం చుల ఫోరం మాజీ అధ్యక్షులు మేకల ఎల్లారెడ్డి మృతుని కుటుంబాన్ని పరా మర్శించి వారి కుటుంబానికి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ. 5000 వేల ఆర్థిక సహాయంను గురువారం అందించారు. ఈ కార్యక్రమం లో మల్లారెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ ముద్దసాని బిక్షపతి, వీణవంక మండ ల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, మాజీ 3 వ వార్డ్ మెంబర్ స్వరూప - చంద్రయ్య, షాబొద్దీన్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షుడు గోనెల సమ్మన్న ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ నిధుల వినియోగంపై యూసీ ఎందుకివ్వలే?

**- రాష్ట్ర వాటాను ఇంతవరకు ఎందుకు విడుదల చేయలేదు?**

**- కేంద్రం మరిన్ని నిధులిచ్చేందుకు సిద్దంగా ఉన్నా యూసీ జారీలో జాప్యమేల?**

**- రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీజేపీ నేతలు గంగాడి క్రిష్ణారెడ్డి, బాస సత్యనారాయణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్మార్ట్ సిటీ మిషన్ లో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.30.62 కోట్ల నిధులు విడుదలై 3 నెలలైనా ఇంతవరకు నిధుల వినియోగంపై యుటిలైజేషన్ సర్టిఫికేట్ (యూసీ) ఎందుకివ్వలేదని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ ఈరోజు(గురువారం) విడుదల చేసిన ప్రకటనలో ప్రశ్నించారు.స్మార్ట్ సిటీ పనుల ప్రగతికి సంబంధించిన నిధుల విషయంలో కేంద్రం తన వాటా కింద 3 నెలల క్రితమే 30.62 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినా, రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను ఏయే పనులకు వినియోగించిందో తెలపాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో కేంద్రంతో సమానంగా రాష్ట్రం విడుదల చేయాల్సిన రూ.30.62 కోట్లను ఇంతవరకు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు.నిధుల వినియోగంపై యూసీలిస్తే... సుమారు మరో రూ.100 కోట్ల మేరకు నిధులను విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసినప్పటికీ రాష్ర ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటితో స్మార్ట్ సిటీ మిషన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో తక్షణమే కేంద్ర నిధుల నిధుల వినియోగంపై యూసీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ మహిళల వీరత్వానికి ఐలమ్మ ప్రతీక

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ ప్రాంతంలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన పోరాటాలలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ మహిళల వీరత్వానికి ప్రతీక అని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు వీరనారి చిట్యాల ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్, రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయి కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కొలిపాక శంకర్, నల్ల బాలరాజు, వెంకటేశ్వర్లు, వేల్పుల ప్రభాకర్, వేల్పుల రత్నం, సదానందం, వెంకటస్వామి, కొలిపాక మహేష్, నల్ల సుమన్, పంజాల రాంశంకర్ గౌడ్, పంజాల శ్రీధర్ గౌడ్, నల్ల రాజు, సుంకరి రాజమౌళి, కొలిపాక శ్రీనివాస్, సందీప్, విద్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**సూర్య శంకరపట్నం**



తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ద టిపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్అన్నారు గురువారం నాడు ఐలమ్మ 129వ జయంతి శంకర పట్నం మండల కేంద్రంలో రజక సంఘం మండల అధ్యక్షులు తాడిచర్ల తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎస్సై కొత్తపల్లి రవి, ఎంపీఓ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్,బీసీ నాయకులు, నాంపల్లి తిరుపతి, బిజెపి నాయకులు దండు కొమురయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్, అంబేద్కర్ సంఘ నాయకులు మెరుగు శ్రీనివాస్, సముద్రల సంపత్, కల్వల భద్రయ్య,, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఎలబాక గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ వూట్ల దేవయ్య ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహం ప్రారంభించగా ముఖ్య అతిథిగా సింగిల్ విండో అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కొత్తిరెడ్డి కాంతారెడ్డి లు పాల్గొని విగ్రహా ఆవిష్కరణ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం జగ్జీవన్ రామ్ తన జీవితాన్ని అంకితం చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కొయ్యడ జాన్, అంబేద్కర్ యువజన నాయకులు వూట్ల అశోక్, తెలంగాణ మండల అంబేద్కర్ సంఘాల కార్యదర్శి కాశపాక లూక, విగ్రహ కమిటీ సభ్యులు వూట్ల జీవరత్నం, వూట్ల సుదర్శన్, వూట్ల సైమోన్, స్టీఫెన్, దేవదాస్, ప్రకాశం, భాస్కర్, డేనియల్, తదితర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సుఖ వ్యాధులున్న వారికి ఎయిడ్స్ పరీక్షలు

**- జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ డీపీఎం సురేందర్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**




సమాజంలో సుఖ వ్యాధులతో బాదపడే ప్రతి ఒక్కరు హెచ్ఐవి స్క్రీనింగ్ చేయించుకోవాలని జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ డీపీఎం సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో ఐసిటిసి కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖవ్యాధుల పై ర్యాలీ నిర్వహించారు. ఏరియా హాస్పిటల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నర్సింగ్, ల్యాబ్ సిబ్బంది ఎయిడ్స్ నివారణపై కరపత్రాలు, ఫ్లకార్డులు ప్రదర్శించారు. ఎయిడ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవితో బాధపడే ప్రతి ఒక్కరూ విధిగా ఏఆర్టి మందులు వాడాలని కోరారు. హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో ఏఆర్టీ మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఏఆర్టీ మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా జీవిత కాలం జీవించవచ్చని అన్నారు. హెచ్ఐవి గురించి సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1097 ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఐసిటిసి సూపర్ వైజర్ పిఆర్ శ్రీనివాస్, ఐసిటిఎస్ కౌన్సిలర్ బి. సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ జి. ప్రశాంత్, ఎస్టి ఎస్ లు దేవేందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, సులోచన, ఉమ, రవీందర్, భాస్కర్, శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిధులు ఉన్న సబ్ సెంటర్‌కు స్థలం లేదు

**సూర్య శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో కేశవపట్నం సబ్ సెంటర్‌కు ప్రభుత్వ నిధులు ఉన్నా కూడా స్థలం లేక జాప్యం చేస్తున్న సంబంధిత అధికారులు, కేశవపట్నం లో సబ్ సెంటర్ నిర్మించాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నం జరుగుతుంది. కానీ ఎందుకో భూమికోసం శ్రద్ధ తీసుకున్న నాయకుడే లేడు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. కేశవపట్నం ప్రజలంతా ప్రధాన వైద్య కార్యాలయాన్ని మీదనే ఆధారపడి ఉంటున్నారు. స్థలం కోసం ముచ్చటగా మూడుసార్లు మూడు ప్రాంతాల్లో స్థలం కోసం చర్చించినట్లు తెలిసింది. కానీ నిధులు వచ్చి మూలుగుతున్నాయి. కానీ స్థలం దొరకక అయోమయం అవుతున్నారు. తక్షణమే అధికారులు స్థలాన్ని చూసి సబ్ సెంటర్ ను నిర్మించాలని లేకుంటే ఆందోళన చేయవలసి వస్తుందని ప్రజలు హెచ్చరించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య,ఎండపల్లి**



మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతిని పురస్కరించుకొని రజక సంఘం అధ్యక్షుడు నస్పూరి మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కాల్వ శంకరయ్య,కార్యదర్శి వర్ధవెల్లి తిరుపతి,కోశాధికారి కలకోట పోచయ్య,రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు,అలాగే వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గురువారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటం చేసిన వీరానారీ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శప్రాయం అని వివేకానంద యూత్ సభ్యులు అన్నారు.చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు నగేష్, ఉపాధ్యక్షులు తిరుపతి,రాజేందర్,కిరణ్, మల్లేష్,తునికి రవి,ప్రశాంత్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ సమస్యలును వెంటనే పరిష్కరించాలి

**- ఏబీవీపీ అద్వర్యంలో ఇంచార్జి ఉపాకులపతి వినతిపత్రం**

**సూర్య కరీంనగర్ టౌన్**



శాతవాహన విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి 14 కోర్సులో ఎనిమిది కోర్సులు ఫైనాన్స్‌గా ఉండడం వల్ల బడుగు బల హీన వర్గల విద్యార్థులు ఫీజులు కట్టలేక పోతున్నారు కావున సెల్ఫ్ ఫైనస్ కోర్సులని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేసారు. యూనివర్సిటీలోని బోధన మరియు బోధ నేతర సిబ్బందిని వెంటనే నియమించాలి. విశ్వవిద్యాలయంలో 114 సిబ్బంది అవసరంఉంటే కేవలం 63 మంది సిబ్బందితో నడుపుతున్నారు, సిబ్బంది కొరత వల్ల విద్యార్థులకు సమయానికి నాణ్యమైన విద్యా అందకా విద్యార్థులు నష్టపోతున్నారు కావున వెంటనే సంపూర్ణంగా రెగ్యులర్ బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలి, గత రెండు సంవత్సరాల నుండి శతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ph.D నోటిఫికేషన్ లేక కరీంనగర్ ఉమ్మడి జిల్లా విద్యార్థులు NET, SETఅర్హత సాధించినప్పటికీ విద్యార్తులు అడ్మిషన్ వేస్కోనికి అవకాశంలేక విద్యార్థులు నష్టపోతున్నారు కావున వెంటనే ph.D నోటిఫికేషన్ విడుదల చేయాలి అని డిమాడ్ చేయడం జరిగింది అదేవిధంగా యూనివర్సిటీలో నూతన,వృత్తి విద్య కోర్సులను ప్రవేశపెట్టాలి మరియు నూతన హాస్టల్ భవనం నిర్మించాలి అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ జెల్లపెల్లి అంజన్న యూనివర్సిటీ నాయకులు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- తెలంగాణ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఆడెపు దినేష్**

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఆడెపు దినేష్ ప్రకటనలో తెలియజేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా విడుదల చేయాలని కోరారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల**



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీం వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జగిత్యాల చింతకుంట వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,కమిషనర్ సమ్మయ్య, ఆర్డీవో మధుసుధన్,స్థానిక కౌన్సిలర్‌లు బాలే లత శంకర్, పద్మ పవన్,పంబాల రాం కుమార్,నక్క జీవన్ ,కౌన్సిలర్‌లు,రజక సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మన్మోహన్ సింగ్ జన్మదిన వేడుకలు

**సూర్య గన్నేరువరం**



భారత మాజీ ప్రధాని,ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ 92వ జన్మదినం సందర్భంగా గన్నేరువరం మండలం గుండ్లపల్లి లో కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదికార ప్రథినిధి ముల్కల మల్లేశం,నాయకులు ఎర్రల రాజయ్య,బొల్లి రవీందర్,చాడ సతీశ్ రెడ్డి,కుర్మెల్లి రమేశ్,హన్మండ్ల శ్రీనివాస్ రెడ్డి,కల్లూరి రాము,తమ్మనవెని కొమురయ్య,రేవోజు కృష్ణమాచారి,కాల్వ మల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ మహాన్‌లో పిల్లల ఆరోగ్య సంరక్షణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం వెంకట్రావు పల్లి గ్రామంలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం పోషన్ మహాన్ క్యాంప్ జరిగింది. అంగన్ వాడీ సెంటర్-1,2,3,5,6 లలో పిల్లలకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. పిల్లల ఎత్తు,బరువు,కొలతలు తీశారు. అందరు పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు గుర్తించారు. సామ్ మామ్ పిల్లలను గుర్తించడం జరిగింది. బాలామృతం గురించి వివరించి,అందించడం జరిగింది. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. తదనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ కొప్పుల అనిత, డాక్టర్.నిఖిల రాణీ మండే, ఎల్.హెచ్.పి సీతారామయ్య,అంగన్ వాడి టీచర్లు బేతి. వనజ రాణి,సరస్వతి, హేమలత,రమ, ఆశా వర్కర్లు ఎ. కల్యాణిలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## -నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేపట్టగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారానికి దశాల వారి ఆందోళనలు

## -ఆర్జీ-3 జీఎం ఆఫీస్ ముందు ధర్నా

## -బ్రాంచ్ కార్యదర్శి రౌతు రమేష్

**సూర్య సెంటినరీ కాలనీ**

బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఆందోళనలు చేయనున్నట్లు ఆర్జీ-3 బీఎంఎస్ కార్యదర్శి రౌతు రమేష్ అన్నారు. సెంటినరీకాలనీ బీఎంఎస్ ఆఫీస్ లో గురువారం ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. ఈ నెల 27 ఉదయం 10 గంటలకు ఆర్జీ-3 జీఎం ఆఫీస్ ముందట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. కార్మిక బంధువులు, కార్మికులు పాల్గొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. 12 డిమాండ్లపై ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సింగరేణి లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించాలని, తగినంత వైద్యా అధికారులను, పారామెడికల్ సిబ్బందిని యుద్ధ ప్రాతిపదికన నియమించాలని, ఆసుపత్రులలో బ్రాండెడ్ కంపెనీ మందులు, నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. సీఎంపీఎఫ్ లో పెట్టుబడి లో జరిగిన అవినీతి, మోసంపై సీబీఐ విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరారు. సిఎంపీఎఫ్ నష్టపోయిన నగదు మొత్తాన్ని రికవరీ చేయాలని కోరారు. ఈ నెల 28 న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వాల్ పోస్టర్ లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మామిడి స్వామి, వల్లపు సురేష్, ఫిట్ కార్యదర్శి మర్రి సంతోష్, కార్యదర్శి పాక కృష్ణ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశా సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## -చొప్పదండి ప్రకాష్

**సూర్య సిరిసిల్ల టౌన్**



వీరనారి,తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాల్లో తన ఉద్యమస్ఫూర్తిని చాటిన చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతిలను ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఐలమ్మ ఆశా సాధన కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి,సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,వైద్య శివప్రసాద్,మ్యాన ప్రసాద్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి చిట్యాల ఐలమ్మ విగ్రహం వద్దకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి యుద్ధ పాఠాలు నేర్పిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మ పాత్ర మరువలేనిదని, రజాకర్ ముకలకు ఎదురొడ్డి దేశ్ ముక్ లకు,జాగీర్రు జమీందారులకు వ్యతిరేకంగా కూలి నాలిని ఏకంచేసి రజాకారులతో రణం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముస్లిం హిందువుల కొట్లాట గా చిత్రీకరిస్తున్న బిజెపి మతోన్మాదులకు ఈ వేదిక నుండి సవాల్ విసిరుతున్నామని వాస్తవానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తమ పాత్ర ఏంటో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని ఇప్పటికైనా తాము చేస్తున్న గ్లోబల్ ప్రచారం తప్పు అని ప్రజల ముందు ఒప్పుకోవాలని అదే క్రమంలో నేటితరం యువత కూడా చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాగుల రాములు,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి పంతం రవి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, అన్నల్దాస్ గణేష్,బుస వేణు,జగ్గాని మల్లేశం,కడారి రాములు,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పాటి కుమార్ రాజు,మంద సుదర్శన్,సిరిసిల్ల రాము,తదితరులు పాల్గొన్నారు.

# రాజేందర్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ధ్యానబోయిన రాజేందర్ తండ్రి చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా నర్మాల గ్రామంలోని వారి నివాసంలోగురువారం బిఆర్ఎస్ నాయకులు రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాప గారి వెంకట స్వామి గౌడ్ నాయకులు దయాకర్ రావు కమ్మరి రాజారాం నర్మాల మాజి సర్పంచ్ ఎడబోయిన రాజుఎగదండి స్వామి గోగు లింగం యాదవ్ చెవుల మల్లేషం బండ రమేష్ భార ధనరాజ్ పురం రాజేశ్వరరావు గడ్డి హరీష్ ఎగదండి రవి తదితరులు పాల్గొన్నారు.



# దుర్గబాయి మహిళా శిశు వికాస కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని దుర్గబాయి మహిళా శిశు వికాస కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణితో కలసి మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించినారు. మహిళా ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించి మహిళాల అభివృద్ధి కోసం ఆనాడు కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల హయాంలో ఏర్పాటు చేసిన మహిళా ప్రాంగణాలు గత పది సంవత్సరాలుగా పట్టించుకున్న నాథుడు లేడని అన్నారు. ఎంతో విశాలంగా తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కరీంనగర్ మహిళా ప్రాంగణన్ని త్వరలోనే అభివృద్ధి చేసి దీని ద్వారా మహిళాలు ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మహిళల స్వయం ఉపాధి పొందటం కోసం అనేక శిక్షణ కార్యక్రమాల నిర్వహించడానికి మహిళా అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ప్రణాళికలు రూపొందించం త్వరలోనే కరీంనగర్లో కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. చెట్లపొదలు గడ్డి,చెత్త చెదారంతో నిండిపోయిన మహిళా ప్రాంగణనికి నెల రోజుల్లో చెత్తను తొలగించి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. అనంతరం మహిళా ప్రాంగణం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మహిళ ప్రాంగణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో లఘు నాటిక ప్రదర్శన, అవగాహన

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో స్వచ్ఛత ఈ సేవ 24వ భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో" బయటి ఆహారం తినడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల" పై ఒక లఘు నాటికను ప్రదర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలో ఫుడ్ సైన్స్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు ఈ నాటికను ప్రదర్శించి తోటి విద్యార్థిని విద్యార్థులకు బయటి ఆహారం తినడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతీదీ కల్తీ అయిన ఈ రోజులలో మనం ఇంట్లో తయారు చేసినటువంటి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బైరం మహేష్, ఏ సి ఓ బి సంపత్ కుమార్,ఏవో బి శ్రవణ్ కుమార్, రామేశ్వరరావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐ ఎం ఏ అధ్యక్షుడిగా రేగొండ రాజేష్

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ రేగొండ రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శిగా డాక్టర్ కటకం జగదీశ్వర్, ట్రెజరర్ గా డాక్టర్ గంద్ర అన్వేష్ లు ఎన్నికయ్యారు. నాలుగవసారి ఐఎంఏ అధ్యక్షుడిగా రేగొండ రాజేష్ ఎన్నిక కావడం పట్ల ప్రజా ప్రతినిధులు, వైద్యులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రేగొండ రాజేష్ మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అలాగే తన ఎన్నికకు సహకరించిన వైద్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**

మాజీ ఎంపీపీ, తో పాటు ఇటీవల ఇటీవల పలు కారణాల తో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యుల ను పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు తాటికొండ విష్ణు భార్య మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మండలంలోని ఐలాపూర్ లోవిష్ణు స్వగృహం లో మాజీ ఎంపీపీ విష్ణుతో పాటు ఇతర కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. గ్రామానికి చెందిన పైడిపల్లి దయాకర్ రావుకోరుట్ల లో ఇటీవల మరణించగా దయాకర్ రావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మండలంలోని సంగెంగ్రామానికి చెందిన కిసాన్ కాంగ్రెస్ నాయకులు పోతుగంటి శంకర్ గౌడ్ తల్లి సోదరుడు ఇటీవల మరణించక శంకర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మాజీ ఎంపిటిసి పోతుగంటి వెంక గౌడ్, ముంజ రాజా గౌడ్, ఎన్నమనేని రామచంద్రరావు, మహేష్ రెడ్డి, తాటికొండ మోహన్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు వృత్తి విద్యలో రాణించాలి

## - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్**



విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్యలో రాణించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. గురువారం మండలంలోని భూపతిపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు దుర్గబాయి మహిళ శిశు వికాస కేంద్రం, ఎల్.ఎం.డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టైలరింగ్ బ్యూటిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శిక్షణ తరగతులలో నైపుణ్యం పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, టైలరింగ్, బ్యూటిషన్ సంబందించిన సామాగ్రిని తెలంగాణ ఉమెన్స్ కో– ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణితో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్యా రాణించి శిక్షణ తీసుకొని ఆర్థికంగా ఎదగాలని గత పాలకులు ప్రభుత్వ పాఠశాలలను, కాలేజీ లను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మేనేజర్ విజయ శ్రీ , డిస్ట్రిక్ట్ మేనేజర్ జయశ్రీ, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కవిత, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం .స్వప్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్ షెల్టరా!... బైక్ షెల్టరా!

**-జేఎన్టీయూ కళాశాల వద్ద దుస్థితి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాల వద్ద నిర్మించిన బస్ షెల్టర్ కాస్త బైక్ షెల్టర్గా మారిందనే ఆరోపణలు వెలువడుతున్నాయి. జేఎన్టీయూ కళాశాల విద్యార్థుల కొరకు ఈ బస్సు షెల్టర్ నిర్మాణం జరిపారు. సెంటినరీ కాలనీ నుంచి గోదావరిఖని వెళ్లే ప్రధాన రహదారిలో ఈ బస్సు సెంటర్ నిర్మాణం జరిపారు. ప్రతిరోజు కళాశాలకు వచ్చే విద్యార్థులు, ఉద్యోగులు ఈ బస్ షెల్టర్లో ద్విచక్ర వాహనాలను ఉంచుతున్నారు. దీంతో ప్రయాణికులు,విద్యార్థులు బయట నిల్చుంటున్నారు. వర్షం కురుస్తున్న సమయంలో విద్యార్థులు, ప్రయాణికులు వర్షంలో తడుస్తున్నారు. వాహనాలు లోపల ఉంటున్నాయి. ఇప్పటికైనా జేఎన్టీయూ అధికారులు స్పందించి వాహనాలను తీయించాలని విద్యార్థులు ప్రయాణికులు కోరుతున్నారు.

## కరాటే, కుంగ్ ఫు పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జాతీయ కుంగ్ ఫూ, కరాటే, తైక్వాండ్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి పథకాలు పొందిన మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర గురువారం అభినందించారు. సెప్టెంబర్–22న హైదరాబాద్ లోని యూసఫ్ గూడ లో చీఫ్ ఆర్గనైజర్ సింధు తపస్వి ఇంటర్నేషనల్ క్రీడాకారిణి ఆధ్వర్యంలో జరిగిన మొదటి జాతీయ స్థాయి కుంగ్ ఫూ &కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. జాతీయ ఛాంపియన్షిప్ 2024 పోటీలలో పెద్దపల్లి జిల్లా లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నుండి 24 మంది బాలికలు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరీలలో బాలికలు 20 బంగారు పతకాలు, 4 వెండి పతకాలు సాధించారని అన్నారు. జాతీయ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, తైక్వాండ్ పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే లెజెండ్ హీరో సుమన్ తల్వార్, మంకీ ఫిస్ట్ కుంగ్ ఫు మాస్టర్ జి. సతీష్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు .

## ఈత చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు అమరగాని చంద్రయ్య బుధవారం సాయంత్రం ఈత చెట్టు పైనుండి పడగా తీవ్ర గాయాలు కాగా తోటి కార్మికులు అతన్ని హుటా హుటీనా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి పరీక్షలు నిర్వహించిన అనంతరం వెన్నుపూస దెబ్బతిన్నదని ఆపరేషన్ తప్పనిసరని వైద్యులు వెల్లడించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గాయాల పాలైన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని తోటి గీత కార్మికులు,కుటుంబ సభ్యులు ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వాన్ని కోరారు.

## విధులలో చేరిన ఎం.ఈ.ఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి నూతన మండల విద్యాధికారిగా ఎనగందుల.కొమురయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈయన వెంకట్రావు పల్లె గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం రామగిరి మండలానికి మండల విద్యాధికారిగా నియమించారు. ఈయన రత్నాపూర్ గ్రామంలోని ఎమ్మార్సీ భవన్ లో విధులలో చేరగా పలువురు ఉపాధ్యాయులు సన్మానించారు.

## 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సెప్టెంబర్ 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి. హేమంత్ కుమార్ అన్నారు.లోక్ అదాలత్ నిర్వహణ పై జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి. హేమంత్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 28న జిల్లాలో వున్నా అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని తెలిపారు. లోక్ అథాలత్ అవకాశాన్ని ప్రతి కక్షిదారుడు వినియోదించుకోవాలని, కక్షీ దారులు తమ తమ కేసులను రాజీ మార్గం ద్వారా రాజీ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు జరిగిన జాతీయ లోక్ అదాలత్లో సుమారు 1400 కేసులను రాజి మార్గం ద్వారా పరిష్కరించారని తెలిపినారు.సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**సూర్య - సుల్తానాబాద్**



తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతినీ పురస్కరించుకుని గురువారం రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహనికి మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణలు పూలమాలలు వేసి నీవాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లను ఎదురించిన వీరవనిత, నడుముకి చీర బిగించి చేతికి కొడవలి పట్టి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో దోపిడి పాలకులకు దొరలకు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ ను స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు వార్త ఉత్తమ జర్నలిస్ట్ జాతీయ అవార్డు అందుకున్న నర్సింగరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలుగు వార్త ఉత్తమ జర్నలిస్ట్ జాతీయ అవార్డు గ్రహీతగా 8వ కాలనీకి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మేదరి నర్సింగరావు ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం క్రిష్ణజిల్లా విజయవాడలోని కాకాని గ్రంథాలయం ఆవరణలో జరిగిన తెలుగు వార్త దినపత్రిక ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా చీఫ్ ఎడిటర్ ఎస్ కె.జలీల్ శాలువాతో సత్కరించి అవార్డు తో పాటు మెమోంటోలు అందచేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఎడిటర్ ఎస్ కె.జలీల్ ను మన ప్రాంత పాత్రికేయులైన పారుపెల్లి రాజలింగం, మేదరి నర్సింగరావు, కంక శ్రావణ్ కుమార్, మేదరి రవితేజ, తిరుపతి, తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ బ్యూరో మల్లారి ప్రసాద్ రావు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## డీపీఓ వీర బుచ్చయ్య ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) వీర బుచ్చయ్య ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండే పోశం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి ఉన్నారు.

## రామగుండం ఎన్టీపీసీకి ప్రతిష్టాత్మక అవార్డులు

**సూర్య-గోదావరిఖని:**




రామగుండం ఎన్టీపీసీ పవర్ ప్రాజెక్ట్ అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇంధన సంరక్షణ–పరిశ్రమలు' అవార్డు ను సొంతం చేసుకుంది. ఈ మేరకు బుధవారం రాత్రి న్యూ ఢిల్లీలోని హయత్ రీజెన్సీలో జరిగిన ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్షిప్ అవార్డ్స్–2024 లో ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి, వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండుకు గౌరవప్రదమైన గుర్తింపును అందించారు. పారిశ్రామిక రంగంలో ఇంధనాన్ని ఆదా చేయడంలో ప్లాంట్ యొక్క ఆదర్శప్రాయమైన ప్రయత్నాలను గుర్తించి, ఇంధన రంగంలో తన స్థాయిని మరింత పెంచుకుంటూ, రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ 'ఎనర్జీ కంపెనీ అవార్డ్ – పవర్' విభాగంలో విజేతగా నిలిచింది. ఇది విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమలో దాని స్థిరమైన పని తీరు, నాయకత్వానికి గుర్తింపుగా నిలిచింది. విశ్వసనీయమైన, సమర్థవంతమైన శక్తిని అందించడంలో ప్లాంట్ యొక్క శ్రేష్ఠతను గుర్తించి, భారత ప్రభుత్వ మాజీ పవర్ సెక్రటరీ అనిల్ రజ్దాన్ ఇట్టి అవార్డును అందించారు. అంతేకాకుండా రామగుండం ఎన్టీపీసీ 'ఎనర్జీ కంపెనీ అవార్డు–పునరుత్పాదక'ను పొందడం ద్వారా పునరుత్పాదక ఇంధన ల్యాండ్స్కేప్లో ప్లాంట్ కు పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రదర్శించింది. సాంప్రదాయ, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో అగ్రగామిగా రామగుండం ప్రాజెక్ట్ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. ఈ ప్రతిష్టాత్మక అవార్డులు విద్యుత్, ఇంధన రంగంలో కొత్త బెంచ్ మార్క్లను నెలకొల్పడం, ఆవిష్కరణ, ఇంధన సంరక్షణ, స్థిరమైన అభివృద్ధికి రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ అంకితభావంతో పనిచేస్తుందనే విషయం మరో మారు రుజువైంది.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**సూర్య - సుల్తానాబాద్**



మండలంలోని గర్రెపల్లి గురుకుల పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినిలు వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 14 సంవత్సరాల లోపు విభాగంలో వాలీబాల్ పోటీలో కె.స్నిగ్ధిత,ఏ.వర్షిని, ఎన్.ఆక్షేయ, 17 సంవత్సరాల లోపు హృతిక, ఖోఖో పోటీల్లో సాయిదీప్తి, 400 మీటర్ల పరుగు పందెంలో,టి. సాయిదీప్తి, దీప్తి శ్రీ గంగా, కబడ్డీలో కె.సన్నిహిత, ఖోఖోలో వినీల, డిస్కస్ త్రోలో జి.మానస, ఎస్.అక్షిత లను ప్రిన్సిపాల్, సిహెచ్.గిరిజ తో పాటు డైరెక్టర్ ఆర్.జాహ్నవి, సిహెచ్.అంజలి అభినందించారు.

## జిడికె 11 ఇంక్లయిన్లో ప్రమాధం తృటిలో తప్పిన ప్రాణాపాయం

**- ఊపిరి పీల్చుకున్న అధికారులు**

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**

అర్జీ వన్ పరిధి జిడికే 11 ఇంక్లయిన్ లో ఫస్ట్ షిఫ్ట్ లో ప్రమాధం జరిగింది బొగ్గు వెలికితీత పనులు చేస్తుండగా కంటిన్యూయర్స్ మైనర్స్ (సియం వన్) మీద బండ కూలటంతో అందులో చిక్కుకొని పోయింది అక్కడ పని చేస్తున్న కార్మికులు తృటిలో ఈ ప్రమాధం నుంచి తప్పించుకున్నారు ఈ సియం ను బయటకు తీయటానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది.

## ఆర్.ఎఫ్.సి.ఎల్ లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించండి

**సూర్య-గోదావరిఖని**



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్.ఎఫ్.సి.ఎల్) కర్మగారంలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఆర్.ఎఫ్.సి.ఎల్ సిజిఎం కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆర్.ఎఫ్.సి.ఎల్ ఏర్పాటు ద్వారా ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎదురుచూసినప్పటికీ, ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడ పనిచేస్తున్న కార్మికులను తొలగించి వారి స్థానంలో స్థానిక యువతకు 80 శాతం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సీజీఎం ను కలిసిన వారిలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ బొంతల రాజేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్యతోపాటు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.